# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 12, జూలై 2024 — 16 పేజీలు


## వన మహోత్సవంలో జిల్లాను అగ్రగామిగా నిలబెడుదాం

### రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



9 పేజీలో

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** వన మహోత్సవంలో అందరి భాగస్వామ్యంతో విరవిగా మొక్కలు నాటి జిల్లాను అగ్రగామిగా నిలబెడదామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ పిలుపునిచ్చారు. వన మహోత్సవం, వజ్రోత్సవంలో భాగంగా వరంగల్ మహానగర పాలక సంస్థ అటవీశాఖ సంయుక్త



2 లో..

## ఓరుగల్లులో భూకబ్జాల...

# కథ కంచికేనా..

### నాడు నేడు తేడా ఏమిటీ..?

### కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నీటి మూటలేనా



**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత రెండో రాజధానిగా పిలువబడుతున్న ఓరుగల్లు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విషయం తెలిసిందే.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వందల కోట్ల విలువైన ప్రభుత్వ అసైన్డ్, దేవాదాయ శాఖ భూములు చెరువులు గుట్ట భూములు సైతం నాటి గులాబీ పార్టీ నేతలు కబ్జా చేసిన సంఘటనలు కోకోల్లలు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓరుగల్లు నగరంలో మాజీ బిఆర్ఎస్ నగర ఎమ్మెల్యేల అనుచరులు విలువైన భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టి దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నా అభియోగాలు ఉన్నాయి.కాగా గత డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్నికల సమయంలో ఓరుగల్లు జిల్లా వాసులకు హామీల వర్షం కురిపించారు.భూ కబ్జాదారుల నుండి నగరాన్ని కాపాడుతామని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడుతామని భూ ఆక్రమణదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అసెంబ్లీ ఎన్నికల ముందు నేడు గెలిచి అధికారం చేపట్టిన శాసనసభ్యులు ఆ ఊసే ఎత్తకపోవడం పట్ల ఓరుగల్లు నగర ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నాడు కబ్జాలకు పాల్పడిన బిఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు గులాబీని వీడి హస్తం తీర్థం పుచ్చుకోవడం మళ్లీ వాళ్లే ఎమ్మెల్యేల చుట్టూ ఈగలు ముసిరినట్టు ఉంటూ ఊసరవెల్లిలా పార్టీ రంగులు మారుస్తూ యథేచ్ఛగా తమ పనులు తాము

- -ప్రేమించిన యువతి దూరమైందంటూ యువకుడి పన్నాగం
- -పక్కా పథకం మేరకు అర్ధరాత్రి వేటకత్తితో దాడి
- -భార్య అక్కడికక్కడే మృతి
- -ఆసుపత్రికి తరలిస్తుండగా భర్త మృతి
- -తీవ్ర గాయాలతో విషమంగా కుమారుడి ఆరోగ్య పరిస్థితి
- -స్వల్పగాయాలతో ప్రాణాలతో బయటపడ్డ కూతురు
- -శోకసముద్రంలో పదహారుచింతల్‌తండా గ్రామం

2 లో..



## పదహారుచింత్‌లో ప్రేమోన్మాది



# ఘాతుకం

### నిందితున్ని చంపాలంటూ పోలీసులతో వాగ్వివాదం

### భారీగా పోలీసులతో పటిష్ట బందోబస్తు





**ప్రభాతవార్త-చెన్నారావుపేట:** తాను ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి తనకు దూరమైందంటూ ఓ ఉన్మాద యువకుడు ఏకంగా యువతి తల్లిదండ్రులు, సోదరున్ని లక్ష్యంగా ఎంచుకొని వేట కత్తితో గాతుకానికి పాల్పడగా అభం శుభం తెలియని రెండు నిండు ప్రాణాలు బలికొనగా అడ్డువచ్చిన కుమారున్ని సైతం వదలక విచక్షణ రహితంగా దాడికి పాల్పడిన విశాదకర సంఘటన మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామంలో బుధవారం అర్ధ రాత్రి సుమారు 1.30 సమయంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన బానోతు సుగుణ(36), బానోతు శ్రీనివాస్(42) అనే దంపతులు పూర్తిగా వ్యవసాయం మీదనే ఆదారపడి జీవనం సాగిస్తుంటారు. వీరికి కుమార్తె దీపిక కుమారుడు మధన్ లాల్‌లు ఉన్నారు. కాగా కుమార్తె అమీనాబాద్‌లోని మాడల్‌స్కూల్‌లో చదువుతున్నప్పుడే గూడూరు మండలం గుండెంగకు చెందిన మేకల నాగరాజు

## కుటుంబ నియంత్రణ

# పాటిద్దాం...

### ఆరోగ్యంగా జీవిద్దాం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య.

8 పేజీలో



**ములుగు జులై 11, ప్రభాతవార్త :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్బంగా స్థానిక జిల్లా వైద్యశాలలో ప్రోగ్రాం ఆఫీసర్స్, వైద్య సిబ్బందిచే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము సమావేశ మంది రంలో ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్ మరియు వైద్య సిబ్బందిచే సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరము ఒక థీమ్ వెలువడటం జరుగు తుందని ఈ సంవత్సరము థీమ్ సరైన సమయంలో గర్భదారణ మరియు గర్భంల మధ్య అంతరము, తల్లి బిడ్డలకు క్షేమదాయకం అని తెలిపారు. ప్రస్తుతము ప్రపంచ జనాభా ఎనిమిది వందల కోట్లు దాటిందని, భారత దేశ జనాభా 144 కోట్లు దాటిందని తెలిపారు. ప్రపంచ జనాభా పెరు గుదలపై మాట్లాడుతూ ప్రపంచంలో మొదటగా జనాభాను అరికట్టాలని, మాల్తస్ శాస్త్రవేత్త రూపొందించిన

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో

# 27 మంది ఎస్ఐల బదిలీలు






**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :** వరంగల్ పోలీస్ కమీషనర్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లో ఎస్సైలుగా పని చేస్తున్న 27 మంది సబ్ ఇన్స్‌పెక్టర్లను వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ కిషోర్ ఝా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# పదహారుచింత్‌లో ప్రేమోన్మాది ఘాతుకం

మొదటి పేజీ తరువాయి

అలియాస్ బన్ని అనే యువకుడితో పరిచయం ఏర్పడిందన్నారు. నాగరాజ్ తల్లిదండ్రులది గీసుగొండ మండల కేంద్రం కాగా గుండెంగలో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ ఆటోను కిరాయికి తీసుకొని నడుపుతూ జులాయిగా తిరిగేవాడన్నారు.

**ఎనిమిది నెలల క్రితం ప్రేమ వివాహం....**

కాగా ఇదే పరిచయంతో యువకుడు సదరు యువతికి మరింత దగ్గరై మాయమాటలతో నమ్మించాడన్నారు. హన్మకొండలో ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా తల్లిదండ్రులకు చెప్పకుండా ప్రేమ వివాహం చేసు కున్నాడన్నారు. దీంతో యువతి తల్లిదండ్రులు హన్మకొండలోని సుబేదారి పోలీస్టేషన్‌లో తమ కూతురు అదృశ్యమైందంటూ ఫిర్యాదు చేశాడన్నారు. కాగా కూతురి ద్వారా సమాచారం తెలుసుకున్న తల్లి సుగుణ హైదరాబాద్‌కు వెళ్లిందన్నారు. యువకుడి తల్లిదండ్రులతో మాట్లాడి కూతురికి నచ్చచెప్పి ఇంటికి తీసుకొచ్చిందన్నారు.

**-చెన్నారావుపేట పోలీస్టేషన్‌లో ఇరువురి ఫిర్యాదు....**

కాగా తమ కుమార్తెను బలవంతంగా తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడని ఇందుకు యువకుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా వారు సైతం



పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. అప్పటికే యువతికి తల్లిదండ్రులు కౌన్సిలింగ్ నిర్వహించడంతో తాను తల్లిదండ్రులతోనే ఉంటానని పేర్కొంది. దీంతో పోలీసుల సమక్షంలో పెద్ద మనుషులు చేసిన తీర్మాణం మేరకు వివాహం చెల్లదని ఒకరికి ఒకరికి సంబంధం లేదంటూ చెప్పడంతో వారిరువురు ఎవరి దారిన వారు వెళ్లిపోయారు.

**-పక్కా ప్లాన్.. వేటకత్తితో దాడి....**

కాగా తాను ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి కేవలం తల్లిదండ్రులు ఆమె సోదరుడే కారణమంటూ పన్నాగంతో వారిపై కక్ష పెంచు కున్నాడన్నారు. కొద్ది రోజులు హైదరాబాద్‌లో ఉన్నాక గత నెలక్రితమే తిరిగి గుండెంగలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడన్నారు. ఎలాగైనా వారిని అడ్డు తొలగించుకొని యువతిని తీసుకెళ్లి ఆస్తిని కాజేయాలనే లక్ష్యంతో ఉన్మాదిగా



మారాడన్నారు. ఇందుకు కొద్ది రోజుల నుండి రెక్కి నిర్వ హించాడ న్నారు. అనుకున్న ప్లాన్ మేరకు బుధవారం అర్ధరాత్రి దాటాక గురువారం సుమారు 1.30 గంటల ప్రాంతంలో వేటకత్తితో ఇంటికి వచ్చి ఆరు బయట నిద్రిస్తున్న వారిలో ముందుగా తల్లి సుగుణపై దాడిచేయగా తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. అడ్డుకోబోయిన తండ్రిని సైతం హత మార్చగా కొన ఊపిరితో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడ న్నారు. ఇంట్లో నిద్రిస్తున్న కుమారుడు మదన్‌లాల్ తప్పించు కునే ప్రయత్నం చేయగా అతినిపై సైతం దాడి చేయడంతో మెడ నరాలు తెగి తీవ్ర రక్తస్రావం అయిందన్నారు. ప్రస్తుతం హన్మకొండ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆరోగ్యం విషమంగా ఉందన్నారు. ఈ ఘటనలో కూతురు దీపికకు సైతం చేతులకు గాయలై ప్రాణాలతో బయటపడిందన్నారు. దాడి



అనంతరం ఉన్మాది యువకున్ని అడ్డుకునే ప్రయత్నం స్థానికులు చేసినప్పటికి అతని చేతిలో వేటకత్తి ఉండటంతో భయభ్రాంతులకు గురయ్యారు. అర్ధరాత్రి కావడంతో పూర్తిగా చీకటి ఉండగా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడన్నారు.

**-అదే రాత్రి ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు...**

కాగా దాడి జరిగిన కొద్ది సేపటికే రాత్రి 2గంటల సమయంలో స్థానికులతో విషయం తెలుసుకున్న ఎస్ఐ గూడ అరుణ్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. తెల్లవారే సరికే డీసీపీ రవీందర్, ఏసీపీ



కిరణ్‌కుమార్, సీఐలు చంద్రమోహన్, రమణమూర్తి, ఎస్ఐలు రఘుపతి, ప్రవీణ్‌తో పాటు చెన్నారావుపేట, నర్సంపేట, నెక్కొండ, గూడూరు మండలాల పోలీసులు భారీగా తరలివచ్చి పటిష్ట బందోబస్తు నిర్వహించారు. అలాగే సీపీ ఆదేశాల మేరకు వరంగల్ నుండి క్లూస్ టీమ్‌తో పాటు డాగ్ స్క్వాడ్ బృందాలు తండాకు చేరుకొని పరిసర ప్రాంతా లను ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.



**-శోకసముద్రంలో తండా... నిందితున్ని చంపాలంటూ గిరిజనుల వాగ్వివాదాం...**

కాగా పాడి పంటలు, పచ్చటి పొలాలతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే తండాలో ఒక్కసారిగా అర్ధరాత్రి ఇలాంటి ఘటన జరగ డంతో తండా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రెండు నిండు ప్రాణాలు బల య్యాయనే వార్త దావనంలా వ్యాపించడంతో తండతో పాటు పరిసర తండాల, గ్రామాల వాసులు తెల్లవారే సరికే భారీగా తరలివచ్చారు. రక్తపు మడుగులో విగత జీవిగా పడి ఉన్న సుగుణను చూసి గుండెలు బాదు కుంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇలాంటి విషాదకర సంఘటన తండాలో ఎప్పుడు జరగలేదని విలపించారు. ఇందుకు బాధ్యుడైన ఉన్మాదిని తమకు అప్పగించాలని లేదంటే చంపేయాలని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. శవాన్ని తరలించేందుకు వారు అంగీకరించక పోవడంతో పోలీసులు నానా తంటాలు పడ్డారు. అనంతరం తండాలో ఎస్ఐ ఆధ్వర్యంలో రాత్రి వరకు బందోబస్తు కొనసాగించారు.

**-కత్తి స్వాధీనం పోలీసుల అదుపులో ఉన్మాది....**

కాగా ఘటన జరగగానే ఎస్ఐ అరుణ్ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. సమీపంలోని గుండెంగ ప్రభుత్వ పాఠశాలలో రక్తపు మరకలు పడి ఉన్న కత్తిని పోలీసులు గుర్తించి దానిని స్వాధీనం చేసుకున్నారన్నారు. కాగా దాడికి పాల్పడిన నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుడి తల్లి ఈరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మట్టి పనుల్లో మాయ..!

**అధ్వాన్నంగా చేస్తున్న తాడ్వాయిలో రోడ్డు పనులు**

**నిలిచిపోయిన డ్రైనేజీ కాలువ**

**పనులతో స్థానికుల ఇక్కట్లు**

**డివైడర్‌లో నాణ్యత లేకపోవడం వల్ల మట్టిపోసి పూడ్చివేత**

**పట్టించుకోని ఎన్‌హెచ్ అధికారులు**

**కోట్ల నిధులను కొల్లగొడుతున్న మూడు రకాల పనులు**

మేడారం, జూలై 11, ప్రభాతవార్త:





సెంట్రల్ డివైడర్ పూడ్చేందుకు చేస్తున్న మట్టి పనులను నాణ్యత లేని మట్టి పోసి మాయ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తాడ్వాయిలోని రోడ్డు వెడల్పు పనులను చేపట్టారు. దీనిలో సెంట్రల్ లైటింగ్ కోసం డివైడర్ నిర్మించి అందులో మొక్కలు పెంచేందుకు దోహదపడే నాణ్యమైన మట్టిని పోయాలి. కానీ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఏడాది కాలంగా పత్తా లేకుండా పోయాడు. గుమస్తానే పనులు చే స్తున్నారు. ఈ పనులు ఏ విధంగా ఉన్నాయంటే నాణ్యత లేకుండా చేయడం వల్ల ప్రయాణికులు మరియు ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. సకాలంలో రోడ్డు బిల్లులు రాలేదు. దీంతో ఇబ్బందులు ఇబ్బందులు ఏర్పడతాయనే ముందస్తు ఆలోచనతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నాడు. మేడారం వెళ్లే ఆర్టి గేటు వద్ద ఏర్పాటు చేసిన డివైడర్ నాణ్యత లేక పోవడంతో అంతా కూలింది. మరమ్మతులు చేయకుండానే మట్టి పోయించారు. రోడ్డు వెంబడి వెళ్లే ప్రయాణికులు, ప్రజా ప్రతినిధులు ఈ పనులను చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. ఇవే పనులు నాణ్యత లేకుండా మట్టి పోస్తున్నారు బిల్లులు ఏ విధంగా వ స్తాయని అంతటా ఇదే టాక్ వస్తుంది. ఎన్‌హెచ్ అ ధికారులు కూడా రోడ్డు వెడల్పు పనులను ఏనాడు పట్టించుకున్న దాఖలాల్లేవు. రోడ్డు వెడల్పు కోసం తారు వేసిన రోజున రెండు రోలర్లు వచ్చి చదును చేశాయి. మేడారం మహా జాతర ఉందనగానే హడావిడిగా చేసి వదిలివేశారు. అనంతరం ఈ పనులను పట్టించుకున్న దాఖలాల్లేవు. సైడ్ కాలువ పనులు నత్త నడకన సాగు తున్నాయి. డ్రైనేజీ పనుల్లో నాణ్యత లేని మట్టి పోసి చేతులు దులుపు కున్నారు. అదే విధంగా డివైడర్ పనుల్లో నల్ల మట్టి పోసి పూడ్చ కుండా వదిలివేశారు. దీంతో పనులన్నీ నిలిచిపోయాయి. ప్రయాణికుల కోసం చేపట్టిన కోట్లాది పనులు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడు తున్నారు. సదరు కాంట్రాక్టర్ పనుల పేరుతో కోట్ల నిధులను కొల్లగొట్టాడనే ఆరోపణలు వస్తున్నాయి .

# ఎవెన్యూ ప్లాంటేషన్, నర్సరీలోని మొక్కలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

ములుగు, జూలై 11, ప్రభాతవార్త :




జిల్లా అదనపు కలెక్టర్ తాడ్వాయి మండలం నర్లాపూర్ గ్రామంలోని చింతల్ క్రాస్ వద్ద ఉన్నా ఎవెన్యూ ప్లాంటేషన్, నలలో పర్యటించి మొక్కలనున పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సిబ్బందితో మాట్లాడుతూ మొక్కల స్థాయి చూసి ఎలాంటి ప్రదేశాల్లో ప్లాంటేషన్ చేయాలో సూచించారు. జంపన్న వాగు, రెడ్డిగూడెం ప్రాంతాలో ప్లాంటేషన్ చేయాలని రైతులకు ఒక్కక్కరికి 5 మామిడి మొక్కలను అందించి పొలంగట్లపై ప్లాంటేషన్ చేసే విధంగా వారికి సలహాలు సూచనలు అందిస్తూ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.

# ఓరుగల్లులో భూకబ్జాల కథ కంచికేనా..

మొదటి పేజీ తరువాయి

తాము చేసుకుంటూ దర్జాగా తిరుగుతుండడంతో నగర ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.నాడు నేడు తేడా ఏమిటనీ సామాన్య ప్రజలు సైతం రాజకీయ నేతల తీరు పట్ల మండిపడుతున్నారు.పదవుల కోసం తమ భూ దందాలను తమ ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీ మారుతున్న కబ్జాకో రులను నగర ప్రజలు ఈసడిమకుంటున్నారు.విలువలు లేని రాజకీయాలతో చెలామణి అవుతున్న అట్టి ఓరుగల్లు నగర నేతల పట్ల హస్తం పార్టీ పెద్దలు నగర ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని నగర ప్రజలు కోరుతున్నారు. హన్మకొండ నగరంలోని న్యూ శాయంపేట పరిధిలోని హంటర్ రోడ్ ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 940లో కోట్ల రూపాయల విలువైన సుమారు వెయ్యి గజాల ప్రభుత్వ భూమి దాన్ని ఆనుకోని ఉన్న ప్రభుత్వ గుట్టను సైతం ఆక్రమించిన మాజీ బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు హస్తం పార్టీలో చేరి చక్రంతిప్పుతున్నారన్న విమర్శలు బహాటంగానే వినబడుతున్నాయి. ముఖ్యంగా వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గ పరిధిలోని నగరంతో పాటు విలీన గ్రామాలలో ఆక్రమ భూ దందాను ఆపాలని భూకబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఓరుగల్లు నగరంలోని నాళాలపై నిర్మించిన ఆక్రమ నిర్మాణాలను తొలగించాలని ఓరుగల్లు నగర ప్రజలు కోరుతున్నారు.



# పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి



**భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు పాలన యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి కోరారు. కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను యూనియన్ నాయకులు తమ సమస్యలను వివరించిన అనంతరం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాంచంద్రమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రస్తుత ప్రభుత్వ వర్కింగ్ ఉద్యోగులకు 4 శాతం డీఏ ఇవ్వాలని, నగదు రహిత వైద్యంను ప్రవేట్, ప్రభుత్వ, కార్పోరేట్ ఆసుపత్రులలో అందజేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఎలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిటీ నివేదికను వెంటనే అమలు చేయాలని, పెన్షన్ కమ్యూనికేషన్ కాలపరిమితిని 15 నుండి 12 ఏళ్లకు తగ్గించాలని, 398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. క్రాంతి బ్యూటరీ పెన్షన్ స్థానంలో పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య, నాయకులు గాధం పోచయ్య, లావుడ్యా రాంనాయక్, కట్ల రమణారెడ్డి, ఠాకూర్ విక్రం సింగ్, పుప్పాల రామారావు, పి నారాయణరెడ్డి, జూనుతుల రవీందర్‌రెడ్డి, బిక్కనూరి లక్ష్మణ్‌రావు, రామన్న, ధన్‌సింగ్, సత్యనారాయణరెడ్డి, అంజన్న, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణపల్లి బ్లాకును సింగరేణికి కేటాయించాలి

## ఏఐటియుసి ఆధ్వర్యంలో 5వ రోజుకు చేరిన దీక్షలు



**భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను కార్పోరేట్ కంపనీలకు వేలం వేయకుండా తెలంగాణలోని శ్రావణపల్లి బ్లాకును సింగరేణి సంస్థకే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ముందు చేపట్టిన నిరాహారదీక్షలు గురువారంకు 5వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం 10 నుంచి 300 బ్లాకులను వేలం వేయటం జరిగిందని, ఈ వేలం వేయటాన్ని నిరసిస్తూ 2015, 2016, 2017లలో కార్మిక సంఘాలు ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. అందులో భాగంగానే తెలంగాణ నుండి శ్రావణపల్లి బొగ్గు బ్లాకును వేలం వేయటానికి పూనుకున్నారని అన్నారు. పార్లమెంట్‌లో మైనింగ్ యాక్ట్ ప్రవేశపెడితే బిఆర్ఎస్ ప్రభుత్వం దానికి మద్దతు పలికి ఆ బిల్లును పాస్ చేసించిందని, ఎలాంటి అర్హతలు లేని అరబిందో, అవంతిక కంపనీలకు గనులను లీజుకు కట్టబెట్టిన ఘనత బిఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను వేలంలో పాల్గొనకుండా చేసి దొడ్డిదారిన అగ్రిమెంట్ చేసుకొని తన అనుచరులకు టెండర్లను కట్టబెట్టిందని విమర్శించారు. అలాగే మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ నుండి ఎన్నికైన గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి గనుల వేలాన్ని హైదరాబాద్‌లోనే వేలం పాటలో పెట్టడాన్ని మండిపడ్డారని, సింగరేణి బ్లాకులను వేలం వేయటం ఆపకుంటే 2023 తర్వాత సింగరేణి మూసివేసే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం పునర్విభజన చట్టం ప్రకారం సింగరేణి గనులను సింగరేణి సంస్థకే కేటాయించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతంగి రాంచందర్, సుధాకర్‌రెడ్డి, సికిందర్‌సింగ్, తాళ్ల పోషం, రాయనర్సు, క్యాతరాజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గని వద్ద కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు

**భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త**

సింగరేణి డైరెక్టర్ పా ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5వ గని ఆవరణలో గురువారం కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రతి ఉద్యోగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవటం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్, సేఫ్టీ ఆఫీసర్ చంద్రశేఖర్‌రావు, వెంటిలేషన్ ఆఫీసర్ రమేష్, సంక్షేమాధికారి సందీప్, డిప్యూటి మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ హరిప్రసాద్, ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి తెలిపారు.



# శ్రీ లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకున్న జీఎస్సార్

**భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి గురువారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు ఎంఎల్ఎకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయం లోపల స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలను ఎంఎల్ఎకు అందజేశారు. ఎంఎల్ఏ వెంట చెల్పూర్ పీఏసీఎస్ ఛైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి ఉన్నారు.




# వానల కోసం వనభోజనాలకు

**గూడూరు, జూలై 11, ప్రభాతవార్త**



ఈ సంవత్సరం వానాకాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా భారీ వర్షాల జాడ లేకపోవడంతో రైతు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. వరుణుడి కరుణ కోసం కొద్ది రోజులుగా పలు గ్రామాల్లో వనభోజనాలకు తరలివెళ్లడం, వనదేవతలకు, వాన దేవుడికి పూజలు చేయడం, ఉయ్యాల పాటలతో దేవతలను ప్రార్థించడం చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని మారుమూల అటవీప్రాంతంలోని మట్టెవాడ గ్రామంలో కూడా పలు ఆదివాసీ కుటుంబాలవారు వన భోజనాలకు తరలివెళ్లారు. వనదేవతలకు మొక్కుకొని వర్షాలు కురువాలంటూ వేడుకున్నారు.

# పోలీసు పహారాలో గుండెంగ గ్రామం

**గూడూరు, జూలై 11, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలంలోని పదహారుచింతల తండాలో జరిగిన జంట హత్యల నేపథ్యంలో గూడూరు మండలంలోని గుండెంగ గ్రామంలో గురువారం పొద్దంతా పోలీసులు మోహరించారు. గుండెంగ గ్రామానికి చెందిన వ్యక్తే హత్య సంఘటనలో నిందితుడుగా ఉండగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గూడూరు సిఐ బాబురావు, ఎస్ఐలు నగేష్, దిలీప్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆగ్రహంతో ఉన్న హతుల కుటుంబ సభ్యులు, బంధువులు, తండావాసులు నిందితుడిని కఠినంగా శిక్షించాలని నర్సంపేటలో పెద్దెత్తున ఆందోళన చేపట్టిన క్రమంలో గుండెంగ గ్రామంలో కూడా దాడులు పాల్పడే అవకాశం ఉందని అనుమానించిన పోలీసులు అప్రమత్తమయ్యారు. జంట హత్యల సంఘటనల నేపథ్యంలో గుండెంగ గ్రామానికి చెందిన మరి కొందరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుండగా గురువారం రాత్రి 10 గంటల వరకు కూడా పోలీసులు గ్రామంలో మోహరించి ఉన్నట్లు తెలిసింది.

# అన్నారం విద్యార్థుల క్షేత్రపర్యటన

**కేసముద్రం/కేసముద్రం రూరల్,జూలై11,ప్రభాతవార్త**



మండలంలోని అన్నారం పాఠశాల విద్యార్థులు గురువారం క్షేత్రపర్యటన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడుపు రవీందర్, ఉపాధ్యాయులు పట్నాల సత్యనారాయణలు విద్యార్థులను క్షేత్రపర్యటనలో భాగంగా కేసముద్రం మండలకేంద్రంలోని శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకెనాల్, వ్యవసాయ మార్కెట్, పోస్టాఫీస్, ఎస్‌బిఐ బ్యాంకు, గురువారం సంత, పోలీస్ స్టేషన్, డిసిసిబి బ్యాంకు, మండల వనరుల విద్యాకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు ప్రజలకు, దేశాభివృద్ధిలో ఏవిధంగా ఉపయోగపడుతాయనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీధర్, శ్రీనివాసశర్మ, సోని, ఉల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పదవులు కోరుకుంటే రావు..ప్రజల మనసులో ఉంటేనే పదవులు వస్తాయి

-గ్రామాలల్లో చేసిన అభివృద్ది పనులే శాశ్వతంగా ఉంటాయి

-నాయకులకు పదవులు ఎప్పుడూ శాశ్వతం కావు

-మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్దికి కృషి

-మాజీ ఎంపీపీ రాణీబాయి-రామారావు



*మహాదేవపూర్(కాటారం), జూలై 11, (ప్రభాతవార్త)*

నాయకులకు పదవులు కోరుకుంటే రావని,ప్రజల మనసులో ఉంటేనే పదవులు అవే వస్తాయని గ్రామాలల్లో చేసిన అభివృద్ది పనులే శాశ్వతంగా ఉంటాయని మహాదేవపూర్ మండల తాజా మాజీ ఎంపీపీ బి. రాణిబాయి రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలని వాసవినగర్‌లో కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సమావేశంలో మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావు పాల్గొన్నారు. ఎంపీపీ బి. రాణిబాయి రామారావు మాట్లాడుతూ...అతిగా ఆరాట పడితే...మనం కోరుకుంటే పదవులు రావని, మంచితనం, సేవాగుణం ఉండి ప్రజల మనసుల్లో ఉంటేనే పదవులు వస్తాయని అన్నారు. మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం, అభివృద్ది కృషి చేద్దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకొని మండలంలోని ప్రధాన సమస్యలపై నివేధికలు తయారు చేసి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని మాజీ ఎంపీపీ బి. రాణీబాయి రావారావు సూచించారు. నాయకులకు పదవులు శాశ్వతం కాదని, పదవి లేకున్నా ప్రజలతో మమేకమై పనిచేస్తే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమిష్టిగా పని చేసి సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి పదవుల్ని హస్తగతం చేసుకోవాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా మండల అభివృద్దికి కృషి చేశామని, సుమారు 15 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు, పాఠశాల అదనపు గదులు, అంగన్ వాడి భవనములు, హమాస్ లైట్లు,బోరు బావులు, పార్క్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేశామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయిన రైతులకు, పంట భూములు ముంపుకు గురవుతున్న రైతులకు అండగా ఉండి నష్ట పరిహారం ఇప్పించేందుకు కృషి చేద్దామని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చేపట్టిన చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని 10వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు సమన్వయంతో ప్రజా సంక్షేమం కోసం కృషి చేద్దామని మాజీ ఎంపీపీ బి. రాణీబాయి రామారావు అన్నారు. మాజీ ఎంపీటీసీ, జెడ్పిటీసీలను మాజీ చైర్మన్ గుడాల కృష్ణమూర్తి ఘనంగా సన్మానించారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## పదవులు శాశ్వతం కాదు..ప్రజాసేవే ముఖ్యం..

-కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్

-స్వంత నిధులతో అభివృద్దికి కార్యాచరణ

-కాటారం ముఖ్య కూడలిలో డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం...

*కాటారం, జూలై 11, (ప్రభాతవార్త)*



పదవులు శాశ్వతం కాదని ప్రజాసేవే తమ కర్తవ్యమని భావించి కాటారం గ్రామ పంచాయతీ ప్రజలకు ప్రజాసేవలోత ముందుంటానని కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయని శ్రీనివాస్ అన్నారు. కాటారం గ్రామంలోని ముఖ్య కూడలిలో గల పోడేటి వారి ఇండ్ల సముదాయం వద్ద వర్షాకాలం రావడంతో నీరు నిల్వ ఉండి సమీపంలోని ప్రజలు, స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వెంటనే స్పందించి తమ స్వంత ఖర్చులతో సమస్య శాశ్వత పరిష్కారం దిశగా డ్రైనేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ స్వంత ఖర్చులతో గ్రామ శ్రీకారం చుట్టడం పట్ల గ్రామ ప్రజలు నాయిని శ్రీనివాస్‌ను అభినందిస్తున్నారు. వారి వెంట స్థానిక ప్రజలు, ఉన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*చిట్యాల, జూలై 11, (ప్రభాతవార్త)*



మండలంలోని జడలపేట ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులపై వెళ్ళిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పాఠశాలలో గురువారం ఘనంగా సన్మానించారు. బదిలీపై వివిధ మండలాలకు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,రామకృష్ణ, పాషా, సంజీవ, పద్మ, హరితలు, వెళ్లారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ కామిడగి రత్నాకర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సంగీత, పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమనీ మాజీ సర్పంచ్ రత్నాకర్ రెడ్డి అన్నారు. ఏపీఎస్ చైర్మన్ స్వప్న, ప్రధానోపాధ్యాయులు కే.వాసంతి, గ్రామస్తులు ప్రభాకర్, రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు మధు, లక్ష్మి, పావన, లావణ్య, శరత్ బాబు, రఘుపతి, రజిత, లింగయ్య, పూర్వ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకాష్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*కాళేశ్వరం, జూలై 11, (ప్రభాతవార్త)*



హైదరాబాద్‌లోని బషీర్ బాఘ్ పరిశ్రమ భవనంలో శుక్రవారం రోజున ఐటీ ఇండస్ట్రీస్ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా వారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేంగాని అశోక్, కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోటు మల్లారెడ్డి, పాల్గొని రాష్ట్ర ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిని శాలువాతో సన్మానించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం యొక్క చిత్రపటాన్ని అందజేశారు.

## చదువులో ముందు...అల్లరిలో వెనుక ఉండాలి..

-విద్యాలయాల్లో ర్యాగింగ్‌కు చోటివ్వకూడదు

-సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాంరెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*




విద్య నేర్చుకోవడంతో పాటు చక్కని క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావంతో, స్నేహపూర్వక వాతావరణంలో చదువులు కొనసాగించాలని అన్నారు. ఒకరిని ఒకరు ర్యాగింగ్ చేసుకొని బాధపెడితే అది సంస్కారం కాదని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ ను అలవాటు చేసుకోకూడదు అని జడ్జి అన్నారు. ఎవరికి ఆపద వచ్చినా కూడా జిల్లా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలన జి. ప్రియాంక, న్యాయవాది మచ్చ వసంత, అధ్యాపకులు, విద్యార్థులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీకి సన్మానం

*కాళేశ్వరం, జూలై 11, (ప్రభాతవార్త)*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్యని శుక్రవారం నాడు మద్దులపల్లిలో కాంగ్రెస్ నాయకులు పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. వారు మాట్లాడుతూ ఎంపీటీసీ పరిధిలఓని గ్రామాలకు తనవంతు దుర్గయ్య కృషి చేశారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోర్లల్ల సునీత, మాజీ ఉపసర్పంచ్ నిట్టూరి సుజాత రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూతల దుర్గయ్య, కోర్లల్ల బానయ్య, శ్యాంసుందర్, సమ్మయ్య, వంశీ, నదువలి, సమ్మయ్య, రవి, వెంకయ్య, సంతోష్, సమ్మరాజులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత

-రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

*కాటారం, జూలై 11, (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం గారేపల్లికి చెందిన చీమల సులోచనకి రూ. 2,50,000వేల ఎల్ఓసి మంజూరు చేసినట్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కాగా చీమల సులోచనకి బ్రెయిన్‌కి సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి ర. 2 లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రూ. రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## కాటారంలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

*కాటారం, జూలై 11, (ప్రభాతవార్త)*



కాటారం మండల కేంద్రంలో బండి సంజ య్ అభిమానులు స్థానిక కాటారం సెంటర్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినంను పరస్కరించుకొని కేకు కట్ చేసి, మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగవంతుడి ఆశీర్వాదంతో భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలి అని, ఇలాంటి పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంజయ్ అన్న అభిమానులు పూసల రాజేంద్ర ప్రసాద్,పాగే రంజిత్ కుమార్, జిల్లెల శ్రీశైలం యాదవ్, మంత్రి సునీల్, బొల్లి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిఈఓను కలిసిన టిఎస్ యుటిఎఫ్ బృందం

హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 11, ప్రభాతవార్త :



హనుమకొండ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి డి.వాసంతిని టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా బాధ్యులు గురువారం హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీఈఓ వాసంతి మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ పటిష్టతకు, పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్‌రాజు, పెండెం రాజు, జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్ బాధ్యులు సుదర్శన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారత నాస్తిక సమాజం మహాసభలను విజయవంతం చేయండి

## -ఆల్ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



హన్మకొండ జిల్లా కేంద్రంలో జరుగు భారత నాస్తిక సమాజం మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆల్ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువార భారత నాస్తిక సమాజం మూడో మహాసభల గోడ ప్రతులను సాయిని నరేందర్ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24న హన్మకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి పి.ఆర్ రెడ్డి భవనంలో డాక్టర్ జయ గోపాల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న భారత నాస్తిక సమాజం మూడో మహాసభలను విజయవంతం చేయాలని వారు అన్నారు. సమాజంలోని కుల, మత, మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేస్తున్న భారత నాస్తిక సమాజం గత 52 సంవత్సరాలుగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో చైతన్య కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కోఆర్డినేటర్ చార్వాక భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, ఆల్ఇండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, రాష్ట్ర కమిటీ సభ్యుడు గుత్తికొండ చక్రధర్, బీసీ సంఘం నాయకులు చాపర్తి కుమార్‌గాడ్గే తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి

రఘునాథపల్లి, జూలై 11 ప్రభాతవార్త :

ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని జనగామ రూరల్‌సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆస్పత్రి చుట్టూ పిచ్చిమొక్కలు ఉండటం, అదేవిధంగాజడ్పీహైస్కూల్‌లో విద్యార్థుల ఆటస్థలం ఎగుడు దిగుడుగా ఉండడంతో సీఐ శ్రీనివాస్‌యాదవ్ తన సొంత ఖర్చులతో హైస్కూల్‌లో మొరం పోయించడంతోపాటు విద్యార్థుల ఆడుకునే విధంగా ఆటస్థలాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఆస్పత్రిలో మొలిచిన పిచ్చిమొక్కలను పరిశీలించి వెంటనే వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు చదివించాలని కోరారు. అలాగే ప్రతీ ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన తెలిపారు.

# పెద్దాసుపత్రికి కావాలి ప్రథమ చికిత్స

## మంత్రులు, కలెక్టర్లు పర్యవేక్షించినా ఫలితం శూన్యం

## డాక్టర్ల నిర్లక్ష్యం రోగుల పాలిట శాపం

## డాక్టర్ల ఆలసత్వం రోగులకు ప్రాణ సంకటం

## అత్యవసర విభాగంలో ఇంజక్షన్ల కొరత

## ఎంజిఎం ప్రక్షాళన ఎపుడు

పోచమ్మ మైదాన్, జూలై 11, ప్రభాతవార్త



పేరుకే పెద్దాసుపత్రి అడుగడుగునా రోగులకు యమ గండాలే. పెద్దాస్పత్రిలో ఇంజక్షన్లు ఉంటే మందులు ఉండవు, మందులు ఉంటే ఇంజక్షన్లు ఉండవు. ఒకవేళ అన్నీ ఉన్నా డాక్టర్లు ఇవ్వడానికి సిద్ధపడరు. డాక్టర్ల నిర్లక్ష్య ధోరణి రోగులకు యమపాశంలా మారుతుంది. హైదరాబాద్ తర్వాత తెలంగాణలో అన్ని రకాల వైద్య సేవలు అందించే పెద్ద ఆస్పత్రిగా వరంగల్ మహాత్మా గాంధీ మెమోరియల్ ఎంజిఎం ఆస్పత్రికి పేరు మాత్రమే ఉందనిపిస్తుంది. ఎంజిఎం మీద అనేక ఫిర్యాదులు మేరకు గతంలో కొండా సురేఖ సమీక్షా సమావేశాలు నిర్వహించి ఎంజిఎం ప్రక్షాళన చేస్తామని తెలిపారు. కాని ఎటువంటి ప్రక్షాళన కాదు కదా కాసంతైనా మార్పు జరగలేదు. మళ్లీ ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బాధ్యతలు చేపట్టిన తర్వాత సిఎం ప్రత్యేక ఆదేశాలు మేరకు ఆకస్మికంగా కలెక్టర్ ఎంజిఎంలో ఒక్కో విభాగాన్ని సందర్శించగా అపరిశుభ్రత, పని చేయని పరికరాలు, డాక్టర్ల పనితీరు, వారి సమయపాలన, ఔషధాల కొరత, రోగుల అవస్థలు ఒకటి కాదు ఒక్కో విభాగంలో అనేక సమస్యలు కలెక్టర్ కంట ముందుకు వచ్చాయి. దీంతో కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి రెండు రోజుల పాటు ఎంజిఎంను సందర్శించారు. అయినా మారని డాక్టర్ల తీరు..ఈ క్రమంలోనే గురువారం ఉదయం సుమారు 8.20కి కడుపు నొప్పితో మహిళా తీవ్ర అవస్థతో ఎంజిఎంలోని అత్యవసర విభాగానికి వెళ్లారు. మొదట ఓపి రసీదుకై సదరు మహిళ భర్త కంప్యూటర్ ఆపరేటర్ అయిన రమేష్‌ను అడగ్గా అవసరం లేదని, డాక్టర్‌కు చూపించుకోమని తెలిపారు. కాని అత్యవసర విభాగంలో ఉన్న డాక్టర్లు మాత్రం రోగి అవస్థ పడుతున్నా అదేమీ పట్టించుకోకుండా 9 గంటలకు ఓపి తీస్తారు అక్కడికి వెళ్లండి అని ఉచిత సలహా ఇచ్చారు. దీంతో రోగి భర్త ఎంజిఎం అధికారికి ఫోను చేయగా సదరు లేడీ డాక్టర్ తాము ఎవరి ఫోను మాట్లాడము అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. కడుపు నొప్పితో బాధపడుతున్న మహిళా రోగిని బయట కుర్చీబెట్టి ఆమె భర్త వెంటనే ఆస్పత్రి సూపరిటెండెంట్‌తో ఫోనులో మాట్లాడించిన తర్వాత చికిత్స ప్రారంభిస్తామని వెంటనే ఓపి చిట్టి తీసుకు రమ్మని అప్పుడు కూడా డాక్టర్ కడుపు నొప్పికి సంబంధించిన ఔషధ ఇంక్షన్ లేదని బయట కనుక్కోని రమ్మని చిన్నచీటి మీద రాసి ఇవ్వడం గమనార్హం. నిస్సహాయతతో విసిగిపోయిన మహిళ భర్త ఇంత పెద్ద ఆస్పత్రిలో కడుపు నొప్పికి సంబంధించిన ఔషధం లేకపోవడం ఏంటని ప్రశ్నించగా స్పందించిన డాక్టర్ ఇంజక్షన్ ఇచ్చే విభాగానికి రోగికి పంపించి ఇంజక్షన్ ఇస్తారు. ఇందేటి అని ప్రశ్నిస్తే చికిత్స జరగదు ఇలా ఉంది ఎంజిఎంలోని డాక్టర్ల పరిస్థితి. ఎన్ని ప్రభుత్వాలు మారినా పాలకులు మారిని ఎంజిఎం తీరు మారేనా అని ప్రజలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు ఇంతకీ ఆ ప్రశ్నించిన భర్త ఎవరంటే ఓ పత్రికలో సీనియర్ పాత్రికేయుడు. ఒక జర్నలిస్టుకే ఎంజిఎంలో ఈ దుస్థితి ఎదురైదంటే.. ఇక సామాన్యుల పరిస్థితి చెప్పనక్కరల్లేదు.



# బమ్మెర పోతన సమాధిని సందర్శించిన ఎమ్మెల్యే

పాలకుర్తి, జూలై 11 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో పాల్గొని అనంతరం బమ్మెర పోతన సమాధిని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా పాలకుర్తి, వల్మిడి దేవాలయా పనులను, బమ్మెర పోతన ఆడిటోరియం పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈ అల్లంలేని నాగేందర్‌రావు, ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఏసీపీ నర్సయ్య, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.




# 2020 పీఆర్‌సీ అమలుకు వినతి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 11 ప్రభాతవార్త :



కేయూలో గత 33సంవత్సరాలుగా పనిచేస్తున్న 80మంది ఉద్యోగులకు 2013లో రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేశారని కానీ వారికి చెల్లించాల్సిన 2020పీఆర్‌సీ చెల్లించలేకపోయిన విషయంలో రాష్ట్ర ఆర్‌టీసీ అండ్ బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం సమర్పించినట్లు, అలాగే ప్లానింగ్ కమిషన్ బోర్డు, త్రిసభ్య కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి, సభ్యుడు ప్రొ.కోదండరాంకు వినతిపత్రాన్ని సమర్పించినట్లు, వారు సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించాలని తెలిపినట్లు బోధనేతర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు లకావత్ యాదగిరి, అబ్దుల్ షుకూర్ తెలిపారు. అదేవిధంగా ఇన్‌చార్జి ఉపకులపతి వాకాటి కరుణను కలిసి సమస్య పరిష్కరించాలని కోరగా వెంటనే విశ్వవిద్యాలయ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయాలని సూచించినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి, పి.కొర్నెల్, ఎ.సతీష్‌బాబు, టి.ప్రభాకర్, పి.అంకూష్ పాల్గొన్నారు.

# పని సంస్కృతిని పెంపొందించడం మీ బాధ్యత

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 11 ప్రభాతవార్త :



పని సంస్కృతిని పెంపొందించడం మీ బాధ్యత అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో గురువారం అడ్మినిస్ట్రేటీవ్ అధికారులు సూపరింటెండెంట్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కచ్చితమైన పనివేళలు, సమయపాలన తప్పనిసరి అన్నారు. ప్రాథమిక స్థాయి శిక్షణ ఇవ్వడానికి యూనివర్శిటీ సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగుల హాజరు విషయంలో కఠినంగా ఉంటామన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య తగ్గిందన్నారు. ఆరోగ్యకరమైన పోటీని పెంపొందిస్తామన్నారు. అదేవిధంగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌ల ఆలస్యం వల్ల కాలేజీలపై అదనపు భారం పడుతుందన్నారు. నూతనంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు యూనివర్సిటీ నిర్వహణపై అవగాహన కల్పించాలని అన్నారు. రెగ్యులర్‌గా ఇటువంటి మీటింగ్‌లు నిర్వహిస్తామన్నారు. అడ్మినిస్ట్రేషన్ ప్రొసీజర్‌లు, అకౌంట్స్, ఆడిట్, కంప్యూటర్, ఆంగ్ల భాషాపై శిక్షణ కల్పిస్తామన్నారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నూతన అంశాలు తెలియచేశారు. నూతనంగా పదోన్నతి పొందిన సూపరింటెండెంట్‌లు కృష్ణమూర్తి, ప్రతాప్, సదాశివుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్‌లు లైబ్రరీ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

తరిగొప్పుల, జూలై 11 ప్రభాతవార్త :

నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నిస్వార్థ ప్రజానాయకుడు, జనగామ ప్రాంత అభివృద్ధికై శ్రమిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, తాజా మాజీసర్పంచ్ దామెర ప్రభుదాస్, నాయకులు జొన్నగోని సుదర్శన్, వంగరామరాజు, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, భూసా యాదగిరి, సాయిల రాజు, పాండ్యాల రాజు, చింతల జైపాల్, యాటెల్లి రవీందర్, ఉప్పులయ్య,సుంకరి సారయ్య, సిద్దిని మహిపాల్,మాటూరి రమేష్, కలకుంట్ల వెంకటయ్య, కాత కిరణ్, ఎడ్లబాబు ఎదునూరి నర్సింహులు, రమేష్ పాల్గొన్నారు.

# వివాదస్పదంగా మారిని లింగాపూర్ పెట్రోల్ బంక్ వ్యవహారం

**అధికారుల నిర్లక్ష్యమా ? ఐఓసి తప్పిదమా ?**
**బంక్ యజమాని ఇచ్చిన తప్పుడు సమాచారమా ?**

**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామం 163 జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ వ్యవహారం వివాదస్పదంగా మారింది. పెట్రోల్ బంక్ ఏర్పాటు లింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోకి రాగా, వెంకటాపూర్ గ్రామపంచాయతీ నుండి గ్రామసభ తీర్మాణం, ఎన్ఓసి ఇవ్వడంతో పలు అభ్యంతరాలు వచ్చాయి. దీనితో గత వారం రోజులుగా ఈ వ్యవహారంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అయితే సర్వే నెంబర్ 1845/2/ఏ/1 లో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ నుండి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ములుగు జిల్లా కలెక్టర్‌కు ఎన్ఓసి నిమిత్తం సమాచారం అందింది. ఈ విషయంలో గ్రామపంచాయతీ, పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఎన్‌హెచ్ వారి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్‌లు వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్ ఎన్ఓసి సర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే నేషనల్ హైవే అధికారుల నిబంధనలు సైతం పరిగణలోకి తీసుకొని అనుమతులు ఇస్తారు. అప్పుడు మాత్రమే ఐఓసి వారు బంక్‌ను సదరు వ్యాపారి పేరున మంజూరు చేస్తారు. గ్రామ పంచాయతీ నిర్మాణ అనుమతులతో, ఎన్‌హెచ్ నిబంధనల ప్రకారం అన్ని సరిగా ఉంటేనే బంక్ ఏర్పాటు జరుగుతుంది. అప్పుడు మాత్రమే సివిల్ సప్లై అధికారులు డీజిల్, పెట్రోల్ అమ్మకాలకు శాఖాపరమైన అనుమతులు ఇస్తారు. అయితే ఇక్కడ ములుగు జిల్లా పంచాయతీ అధికారి ఏప్రిల్ 4వ తేదీ 2024 న వెంకటాపూర్ గ్రామపంచాయతీ కి పెట్రోల్ బంక్ కోసం గ్రామ సభ ఏర్పాటు చేసి తీర్మాణం చేసి ఎన్ఓసి ఇవ్వాల్సిందిగా ఉత్తర్వులు అందాయి. అయితే జిల్లా పంచాయతీ అధికారి జారీ చేసిన ఉత్తర్వులో



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT PANCHAYAT OFFICER, MULUGU.

Rc.No.A2/87/2024 Date: 04-04-2024.

Sub: - Petroleum and Explosive Rules - Mulugu District - Issuance of NOC for Proposed Indian Oil Corporation limited, Warangal retail outlet in Sy. No.1845/2/A/1 of Gram Panchayat Venkatapur of Venkatapur Mandal Grama sabha conduct - Reg.

Ref: - As per the latter of the District Collector, Mulugu Dated: 27-03-2024.

*****

The District Collector, Mulugu vide reference cited, has informed that Proposed Indian Oil Corporation limited, Warangal retail outlet Dealership at location in Sy.No.1845/2/A/1 of Gram Panchayat Venkatapur of Venkatapur Mandal of Mulugu District.

In this matter that the Panchayat Secretary, Gram Panchayat Venkatapur of Venkatapur Mandal is requested to conduct Grama sabha and send the opinion of Gram Panchayat at an early date through Mandal Panchayat Officer, Venkatapur.

The Mandal Panchayat Officer, Venkatapur requested to collect the Grama sabha resolution from Gram Panchayat Venkatapur and Conduct the special enquiry in to the matter and submit the detailed report the above as an early date.

Encl: (5 Pages)

District Panchayat Officer,
Mulugu.

To
The Panchayat Secretary, Gram Panchayat Venkatapur of Venkatapur Mandal.
The Mandal Panchayat Officer, MPP. Venkatapur for necessary action.

సర్వే నెంబర్ 1845/2/ఏ/1 వెంకటాపూర్ అని పేర్కొని ఉంది. అసలు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేది లింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్‌హెచ్ రహదారిని ఆనుకొని ఉంటుంది. ఎన్ఓసి వెంకటాపూర్ గ్రామపంచాయతీ వారు ఇవ్వడంతో లింగాపూర్ గ్రామ పంచాయతీ అధికారి, ప్రజలు అయోమయంలో పడ్డారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ నేషనల్ హైవే అథారిటీ వారి నిబంధనల ప్రకారం ఇంటర్ సెక్షన్ రోడ్డు ఉంటే అక్కడి ఉండి 300 మీటర్లు దాటిన తరువాతనే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వారి నిబంధనల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయం తెలిసి లింగాపూర్ గ్రామస్థులు కొంత మంది పెట్రోల్ బంక్ ఏర్పాటు లో అభ్యంతరాలు వ్యక్తం చేస్తారనే అనుమానంతో వారికి తెలియకుండా వెంకటాపూర్ గ్రామపంచాయతీ నుండి ఎన్ఓసి తీసుకొని, లింగాపూర్ గ్రామ పంచాయతీ నుండి నిర్మాణ అనుమతులు తీసుకుందామనే ప్లాన్ ప్రకారం చేయడం జరిగిందా ? లేదా బై మిస్టేక్ జరిగిందా అనేది అనుమానస్పదంగా ఉంది. అయితే సదరు వ్యాపారి ఐఓసి వారికి తప్పుడు సమాచారం ఇచ్చారా ? లేక బై మిస్టేక్ లో వెంకటాపూర్ గ్రామపంచాయతీ అని పడిందా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. అయితే ఒకవేళ బై మిస్టేక్ లో వెంకటాపూర్ అని ఉత్తర్వుల్లో పేర్కొంటే సదరు డిపిఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులకు ఈ విషయం తెలియదా ?, ఈ మాత్రం అవగాహన లేకుండా ఎలా బంక్ ఏర్పాటుకు గ్రామసభ పెట్టి తీర్మాణం చేసి, ఎన్ఓసి ఇస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో లింగాపూర్ పెట్రోల్ బంక్ ఏర్పాటు విషయంలో గురువారం వార్త పత్రికలో కథనం ప్రచురితం కావడంతో సంబంధిత జిల్లా యంత్రాంగం స్పందించారు. జిల్లా సివిల్ సప్లై అధికారులను విచారణకు ఆదేశించారు. దీనితో సివిల్ సప్లై డిప్యూటి తహసీల్దార్ నితీష్ లింగాపూర్ గ్రామానికి వెళ్లి స్థలం పరిశీలన చేసి అక్కడ కొంత మందితో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో చేపట్టిన విచారణ రిపోర్టును పై అధికారులకు సమర్పించనున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే వెంకటాపూర్ గ్రామపంచాయతీ ఎన్ఓసిని రద్దు చేసి, తిరిగి లింగాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ సభ ఏర్పాటు చేసి తీర్మాణం మేరకు ఎన్ఓసి ఇస్తారనేదిగా ఓ అధికారి ద్వారా తెలిసింది. ఈ నేపథ్యంలో లింగాపూర్ గ్రామానికి చెందిన కొంత మంది పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే వచ్చే ఆదాయంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామని అంటున్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా అడ్డరోడ్డు నుండి 300 మీటర్ల దూరంలో మాత్రమే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలనే నిబంధన ప్రకారం వ్యవహరిస్తారా లేక గ్రామస్థుల తీర్మాణం ప్రకారం అధికారులు అనుమతి ఇస్తారా వేచి చూడాల్సి ఉంది.




## కార్పోరేషన్ చైర్మన్‌లు శ్రీకాంత్ గౌడ్‌ను బెల్లయ్య నాయక్‌ను సత్కరించిన వంగ

*ములుగు, జూలై 11, ప్రభాతవార్త :*



బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా నూతి శ్రీకాంత్ గౌడ్, ఎస్టీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా బెల్లయ్య నాయక్ నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా వారిని ములుగు జిల్లా కాంగ్రేస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ హైదరాబాద్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంగ రవి యాదవ్ తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ గ్రామీణ శాఖ మంత్రి డా. సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా శ్రీకాంత్ గౌడ్, ఎస్టీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌లు ప్రజల సంక్షేమానికి ఎంతో నిబద్ధతతో పనిచేసే నాయకులని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిని రాజు, మాజీ వార్డు సభ్యులు కొనుపుల కుమార్, ములుగు మండల బీసీ సెల్ ప్రచార కార్యదర్శి బొంతల వేణు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రక్త దానం చేస్తే ప్రాణ దానం చేసినట్లే

**జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ములుగులో మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేసిన నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్**

**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :** రక్త దానం చేస్తే ప్రాణ దానం చేసినట్లేనని బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు, ములుగు మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి భర్త గండ్రకోట సుధీర్ యాదవ్ అన్నారు. జనగాం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గండ్రకోట సుధీర్ యాదవ్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ములుగు లో గురువారం మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. అంతకంటే ముందు పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. అంతటితో ఆగక ఆయన కూడా రక్తదానం చేసి పలువురికి ఆదర్శ ప్రాయుడయ్యారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి ములుగు జిల్లాలోని వివిధ మండలాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు, పల్లా రాజేశ్వర్ రెడ్డి అభిమానులు హాజరై స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ సందర్భంగా గండ్రకోట సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్త దానం చేస్తే ప్రాణ దానం చేసినట్లేనని, ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వారవుతారని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో ప్రజల శ్రేయస్సు కోసం స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిత్యం ప్రజల కోసం, ప్రజా అభివృద్ధి కోసం పరితపించే గొప్ప నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కేసీఆర్‌కు కుడి



భుజంగా నిలబడిన నిస్వార్థ రాజకీయ నాయకుడని సుధీర్ యాదవ్ అన్నారు. నిస్వార్థంగా నిరుపేద ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తున్న జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. రక్తదాన శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఆయన పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్రకోట సుదీర్ యాదవ్ అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు, పల్లా రాజేశ్వర్ రెడ్డి అభిమానులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన ఏఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలి

**అసోసియేషన్ అధ్యక్షులు వినయ్ కుమార్**

ములుగు, జూలై 11, ప్రభాతవార్త : సిద్దిపేట కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న రవి కుమార్ పై పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఏఎస్సై ఉమా రెడ్డి దాడి చేసి గాయపరిచినందుకు నిరసిస్తూ ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మసరగాని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి ములుగు జిల్లా కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక న్యాయవాది అని కూడా చూడకుండా పోలీసును అనే అహంకారంతో దౌర్జన్యానికి పాల్పడటం సరైంది కాదని అన్నారు ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, ప్రజలు, ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి కె. సునీల్, సీనియర్ న్యాయవాదులు ఎం. వెంకటేశ్వర్ రావు, బి. సారంగపాణి, బి. చంద్రయ్య, ఆర్. బిక్షపతి, కొండి రవీందర్, ఎస్. చిరంజీవి, బి. ప్రతాప్, ఎం. అశోక్, ఓ. రాజేందర్, ఎం. విజయ్ కుమార్, ఎండీ. మన్సూర్ అలీ, ఎల్. మాధవ శంకర్, కె. కుమార స్వామి, మహిళా న్యాయవాదులు కె. సుష్మిత, పి. అర్చన, బి. నవత, జి. రజిత, ఎం. మానస తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలపై కలెక్టరేట్ ముట్టిడించిన ఎస్ఎఫ్ఐ

**ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి**
**పెండింగ్ స్కాలర్ షిప్పులు విడుదల చేయాలి**
**ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి**

**ములుగు, జూలై 11, ప్రభాతవార్త :** విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ ను ర్యాలీగా వెళ్లి ముట్టడించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్పులను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేశ్, జిల్లా సహాయ కార్యదర్శి మోరే లక్ష్మణ్, జిల్లా నాయకులు రమేష్, ముష్రాఫ్, సాయిచరణ్, శివ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద గిరిజన చదవుల తల్లులకు ఆర్ధిక సాయం అందజేత

**ఆర్ధిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువనేత సూర్య**

*ఏటూర్‌నాగారం, జూలై 11, ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారం మండంలోని రామన్నగూడెం గ్రామానికి మరియు కన్నాయి గూడెం మండలం సింగారం గ్రామాలకు చెందిన ఆదివాసీ విద్యార్థిణులు చదువుపై ఉన్న మక్కువతో ఆర్థిక పరిస్థితులు సహకరించకున్నా ప్రతిష్టాత్మక ఎన్ఐటిలలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ కొనసాగిస్తున్నారు. ఆకుల వారి ఘన్‌పూర్‌లోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసిన కోడి శశాంక, ఆలమ్ శ్వేతలు టిడబ్ల్యూసివోఈలో ఇంటర్ పూర్తి చేశారు. వీరిద్దరు కోడి శశాంక ఎన్ఐటి కుడిచేరి, ఆలం శ్వేత ఎన్ఐటి జలందర్‌లో అడ్మిషన్‌లు పొందారు. ఎన్ఐటిలో కొత్తగా ప్రవేశ పెట్టిన ఇంటిగ్రేటెడ్ కోర్సులకు స్కాలర్‌షిప్ రాకపోవడంతో కోర్సు ఫీజు మరియు హాస్టల్ ఫీజు కట్టలేని పరిస్థితులో ఉన్న ఈ ఇద్దరు విద్యార్థులు ప్రథమ సంవత్సరం పూర్తి చేసి మిగతా మూడు సంవత్సరాల చదువుకు ఆర్థిక పరిస్థితి అ డ్డురావడంతో పలువురుకి విన్నవించగా కాంగ్రెస్ యువ నేత సూర్య వెంటనే స్పందించి ఇద్దరు విద్యార్థినులకు ఒకొక్కరికీ రూ 25 వేలు చొప్పున రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నేత సూర్య మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాక్షించారు. దాతలు ముందుకు వీరికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, జిల్లా నాయకులు ఎండి.ఖలీల్ ఖాన్, గుడ్ల దేవేందర్, వావిలాల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## న్యాయకళాశాలకై ముఖ్యమంత్రికి లేఖ

*వెంకటాపురం(నూగూరు),జూలై11,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని స్దానిక అర్అండ్‌బి అతిథినివాసం అవరణలో గురువారంనాడు గోండ్వానా సంక్షేమ పరిషత్(జిఎస్పి) రాష్ట్ర కమీటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ,ఆంద్రా రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అదిమ తెగలకోసం న్యాయకళాశాల ఏర్పాటు చేయలని ఐదోషెడ్యూల్ భూబాగం అయిన భద్రాచలం కేంద్రంగా అది ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తున్నట్లు అయన తెలిపారు భద్రాచలం డివిజన్‌లో ఉన్న అదివాసీలు విద్యార్దులు ఉన్నతస్దాయికి ఎదగాలని అన్నదే తన అకాంక్ష అని అన్నారు. ఇక్కడ న్యాయ కళాశాల మంజూరు చేస్తే అదిమజాతి విద్యారంగంలో తీర్చిదిద్దడంతోపాటు చట్టాల పరిరక్షణకి తోడ్పడుతాయి అని తెలిపారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,పూనెం ప్రతాప్,పూనెం మునేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన బిల్ట్ భూముల సర్వే

**సర్వేను అడ్డుకున్న రైతులు**

**సర్ధిచెప్పిన తహాశీల్దార్, ఎస్ఐ**

**ఐటీసీ తీసుకున్నట్టా లేక ప్రచారమేనా?**



**మంగపేట జూలై11, ప్రభావాతవార్త** మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీలో జాయింట్ సర్వే గురువారం మొదలైంది. ముందుగా గోదావరి ఇంటెక్వెల్ వద్ద నుండి సర్వే మొదలు పెట్టారు. అక్కడ భూములు ఉన్న రైతులు అందరికీ వారం క్రితం బిల్ట్ యాజమాన్యం రెవెన్యూ అధికారులతో నోటీసులు ఇచ్చారు. అందులో బాగంగానే గురువారం ములుగు సర్వేయర్‌లు, మంగపేట సర్వేయర్‌లు కలిసి జాయింట్ సర్వే నిర్వహించారు. సర్వే మొదలవుతున్న సమయంలో అక్కడికి చేరుకున్న రైతులు తమ భూముల్లో సర్వే ఏవిధంగా చేస్తారని గతంలో కొంత వరకు మాత్రమే భూములు ఇచ్చామని నేడు మాసాగు భూముల్లో సర్వే ఎందుకు చేస్తున్నారని సర్వేయర్‌లను నిలదీయడంతో సర్వే ఆగిపోయింది. ఈవిషయాన్ని మంగపేట తహాశీల్ధార్ బైరి వీరస్వామికి తెలపడంతో ఆయనతో పాటు మంగపేట ఎస్ఐ సూరి అక్కడకు చేరుకుని మీకు అన్యాయం జరగదని తెలపడంతో రైతులు శాంతించారు. గత 6నెలలకు పైగా బిల్ట్‌లో ఉన్న నిర్మాణాలను పడగొట్టి వాటిల్లో ఉన్న స్క్రాప్‌ను తొలగిస్తున్నారు. పనులు నత్తనడకన సాగుతున్నాయని ఇటీవలె మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, కలిసి బిల్ట్‌ను సందర్శించారు ఆసమయంలో వెంటనే పనులు త్వరగా పూర్తి చేసి బిల్ట్‌లో నూతన ప్లాంట్ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించడంతో అధికారులు ఆవిధంగా చర్యలు చేపట్టారు. గురువారం సర్వే ప్రారంభించారు. ఇంటెక్వెల్, గతంలో బిల్ట్‌కు సంబందించిన చెరువులు, చుట్టు ప్రక్కల భుములను సర్వే చేశారు. బిల్ట్‌కు చెందిన 619ఎకరాలు భూమి ఉండాలని ఈసర్వేలో ఎంత ఆక్రమణకు గురైంది అనేది తెలుతుందని అధికారులు తెలుపుతున్నారు. ఈబయట భూముల సర్వే అనంతరం బిల్ట్ ఆవరణలో భూములు, బిల్ట్ కాలనీకి చెందిన భూములు, కాలనీకి వెళ్ళే దారిలో ఉన్న భూములను సర్వే చేయాల్సి ఉంది. ఇంటెక్వెల్ నుండి బిల్ట్ ఫ్యాక్టరీ వరకు వాటర్ పైప్ లైన్‌పై కొందరు ఇల్లు, మరుగుదొడ్లు నిర్మించుకున్నారు వాటిని కూడా తొలగించాలని, వాటి స్థలంలో నూతన పైప్ లైన్ వేయాలని తెలిపారు. చుట్టు ప్రక్కల ఇళ్ళతో ఎటువంటి సంబందం లేదని తెలిపారు. మరో వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి జిల్లా కలెక్టర్‌కు రిపోర్టు పంపనున్నారు అధికారులు తెలిపారు.

## రుణమాఫీపై ఆంక్షలు విధిస్తే సహించేది లేదు

**ధాన్యంకు రూ. 500 లు బోనస్ చెల్లించాలి**

**నష్టపోయిన రైతులకు రూ.25 వేలు ఇవ్వాలి**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

*ములుగు, జూలై 11, ప్రభాతవార్త :*



రుణమాఫీ పై ఆంక్షలు విధిస్తే సహించేది లేదని బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడంతో పాటు వరి ధాన్యంకు రూ. 500 లు బోనస్, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేలు పరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. కౌలు రైతులకు సహితం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుడికి సన్మానం

**వెంకటాపురం(నూగూరు),జూలై11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని టేకులబోరులో ప్రాధమిక పాఠశాలలో ప్రధానోప్యాదాయుడిగా విధులు నిర్వర్తించిన సాధనపల్లి లాలయ్య ఈమద్య జరిగిన బదిలీల్లో భాగంగా విఆర్‌కే పురం గ్రామంలో పాఠశాలకి బదిలీ కావడంతో ఇప్పటి వరకు తమ గ్రామంలో విద్యార్దులకి విద్యాబుద్దులు నేర్పి బదిలీ కావడం పట్ల గ్రామస్తులు అయనను ఘనంగా సన్మానించి పాఠశాల నుండి విడ్కోలు పలికారు. ఈసన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ ఇక్కడికి టీచర్‌గా విధులు నిర్వర్తించడానికి వచ్చిన సమయంలో పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్దుల సంఖ్య చాల తక్కువగా ఉండేది అని గ్రామస్తులలో అవగహన తీసుకువచ్చి విద్యార్దుల సంఖ్యను పెంచడంతోపాటు పాఠశాల అభివృద్దికి నిరంతరం కృషి చేసి మండలంలోనే ఇటు చదువుతోపాటు పాఠశాలను సుందరీకరించడంలో అయన పాత్ర మరువలేనిది అని ఇంత మంచి సేవాలు మాఊరి పాఠశాలకి అందించిన ఉపాద్యాయుడు ఇక్కడి నుండి బదీలిపై వెళ్ళడం భాదకరం అయిన అయన చేసిన సేవకిగాను అయనని సన్మానించి పంపాలని నిర్ణయించి ఈరోజు ఈకార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యారాలు విజయలక్ష్మీ,ఉపాధ్యాయులు ప్రశాంతి, జయరామ్, పరమేశ్వరావు,పండా రామరావు,చైర్మన్ తాటి స్వప్న, గ్రామస్తులు గడ్డం వివేక్,మువ్వా రామకృష్ణ,బాడిస జయబాబు,నల్లబోయిన వెంకటేశ్వర్లు, తాటి నరేష్,బాడిస కిషోర్,జయమ్మ,రాంకీ,పున్నం సులోమాన్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బధిలీల షెడ్యూల్డ్ వెంటనే విడుదల చేయాలి

**టిఎస్. యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య**

*ఏటూర్‌నాగారం, జూలై 11, ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బధిలీల షెడ్యూల్డ్ వెంటనే విడుదల చేయాలి టిఎస్. యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పొదెం సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆకులవారి ఘన్‌పూర్‌లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ పాఠశాలలో బాష పండితుల మరియు ఫిజిలక్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు స్కూల్ అసిస్టెంట్‌గా అప్ గ్రేడ్ చేస్తూ బధిలీలు పదోన్నత షెడ్యూల్డ్‌లను విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రెండు నెలలుగా జీతాలు లేక ఆర్ధికంగా ఇబ్బందిపడుతున్నారని కేజిబివి ఉపాధ్యాయులను రెన్యువల్ చేసి వె ంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి కొండా చెంచయ్య, ఎట్టి స్వరూప, ఏటూర్‌నాగారం మండల అధ్యక్షులు పత్రి కిరణ్, కోశాధికారి పొదెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ పాటిద్దాం

మొదటి పేజీ తరువాయి



సిద్దాంతము. జనాభా విపరీతంగా పెరుగుతున్నది. కనుక జనాభాను అరికట్టాని, కుటుంబ నియంత్రణ పాటించాలని తెలిపారు. అధిక జనాభా వలన వనరులు తగ్గిపోతుంటాయని ఆహార ధాన్యం కొరత ఏర్పడుతుందని నివసించేందుకు గృహ సౌకర్యము లాంటివి కరువవుతాయని, త్రాగునీరు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. దానికై వివాహము నిర్ణీత వయసులోనే చేసుకోవాలని. తక్కువ వయసులో వివాహాలను అరికట్టాలని కోరారు. అధిక జనాభా వలన అనేకమైన అనర్థాలు కలుగుతాయని, కుటుంబ నియంత్రణ పద్దతులు ప్రతి కుటుంబం పాటించాలని విజ్ఞప్తి చేశారు. 2024లో భారత దేశంలోని సంతానోత్పత్తి రేటు ప్రతి స్త్రీకి 2.1 జననాలుగా ఉందని తెలిపారు. ఇది రాను రాను దీన్ని తగ్గించాలని కోరారు. కుటుంబం నియంత్రణ పద్దతులలో తాత్కాలిక పద్దతులను ఉపయోగించాలని, బిడ్డ బిడ్డకు మధ్యన దూరం ఉండేలా చూడాలని, దానికై తాత్కాలిక పద్దతులు స్త్రీలకు నోటి మాత్రలు, అంతర వంటి ఇంజక్షన్లు ఉన్నాయని, పురుషులు నిరోదులు వాడాలని తెలిపారు. తాత్కాలిక పద్దతులు వాడటం వలన స్త్రీల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఒకరు లేదా ఇద్దరు పిల్లలు కలిగిన తర్వాత శాశ్వత కుటుంబ నియంత్రణ పద్దతులు అవలంబించాలని, అవి స్త్రీలకు టూ బెక్టమీ డబుల్ పంచర్ లాప్రోస్కోపిక్ పద్దతులు, పురుషులకు వేసక్టమీ, ఎన్ఎస్వి పద్దతులు ఉన్నాయని తెలిపారు. పరిమిత కుటుంబం వలన పిల్లలకు మంచి ఆహారము చదువు మొదలగు సౌకర్యాలు అందుతాయని వాటి వలన పిల్లలు ప్రయోజకులు అవుతారని,ఆరోగ్యవంతమైన సమాజం నిర్మింపబడుతుందని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణకు స్త్రీలను కాకుండా, పురుషులను ప్రోత్సహించాలని పురుషులకు సులువైన ఆపరేషన్ వేసక్టమీ ఆపరేషన్ చేయించాలని దాని వల్ల స్త్రీల ఆరోగ్యాన్ని రక్షించిన వాళ్లమవుతామని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని. పరిమిత కుటుంబంతో అనేకమైన లాభాలు ఉంటాయని తెలిపారు. అనంతరము కుంటుంబ నియంత్రణ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన వారికి బహుమతి ప్రదానము మరియు ప్రశంసా పత్రము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ద్వారా అందజేయడం జరిగింది. ఇందులో డాక్టర్ సుయేషా బెస్ట్ సర్జన్ జిల్లా ఆసుపత్రి ములుగు, చైతన్యనర్సింగ్ ఆఫీసర్ బెస్ట్ అసిస్టెంట్ జిల్లా ఆసుపత్రి ములుగు, గంగా సుపర్వైజర్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంగపేట, స్వప్న ఎం.పి.హెచ్.ఏ ఫిమేల్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వెంకటాపూర్ ములుగు, కనక లక్ష్మి ఎంపిహెచ్ ఏ ఫిమేల్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వెంకటపూర్ ములుగు, శోభా ఆశ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ ములుగు గారికి అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, జిల్లా కార్యాలయ సిబ్బంది, డెమో తిరపతయ్య, హెల్త్ ఎడ్యుకేటర్లు సంపత్, భాస్కర్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన సూపర్వైజర్స్ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ప్రపంచ దినోత్సవ వేడుకలు

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

మహబూబాబాద్,జూలై11,ప్రభాతవార్త



ప్రపంచ జనాభా దినోత్సవాన్ని గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒక బిడ్డతో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న దంపతులతో లక్కిడిప్ ద్వారా ఎంపిక చేసిన చాగంటి ఉమ-నాగరాజు దంపతులు, అదేవిధంగా తాత్కాలిక గర్భ నిరోధక పద్ధతులైన ఐయుడి వెయించుకున్న బానోత్ సునిత-రవి దంపతులను, అంతర ఇంజెక్షన్ ఒక సంవత్సరం నుండి వాడుతున్న సిహెచ్ శారధ-బుచ్చయ్య దంపతులను ఘనంగా సన్మానించి వారికి ప్రభుత్వం దరుపున వెయ్యి రూపాయల నగదును పారితోషికం అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ ఆరోగ్యకరమైన సమయం, కాన్పుల మధ్య దూరం, తల్లిబిడ్డలకు శ్రేయస్కారం అనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన కుటుంబ సంక్షేమ కార్యక్రమాల వలన సగటు స్త్రీ సంతానోత్పత్తి రేటు టిఎఫ్ఆర్ 1.6తో దేశం సగటుతో 2.3తో పోలిస్తే చాలా మెరుగ్గా ఉన్నామని ప్రస్తుతం శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులైన వ్యాసెక్టమీ, టూబెక్టమిలతో పాటు ప్రత్యమ్నాయ తాత్కాలిక పద్ధతులను ప్రోత్సహించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్ఓ డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ చింత రమేష్, డాక్టర్ శ్రావణ్, విజయ్కుమార్, మాస్మీడియా అధికారి ప్రసాద్, డిపిహెచ్ ఎన్ఓ మంగమ్మ, మహేందర్రెడ్డి, రాజు, గీత, హెచ్.ఈఓ రామకృష్ణ, అరుణ్, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలా....
## పశువుల ఆశ్రమాలా..?

### అనే వార్త కథనానికి స్పందన

ములుగు, జూలై 11, ప్రభాత వార్త :



మంగపేట మండలం, బ్రాహ్మణపల్లి ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల సిబ్బంది, వసతి గృహం మెయిన్ గేటు దగ్గర అపరిశుభ్రతపై పంచాయితీ కార్యదర్శి ముందుకు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల ప్రాంగణంలో ఉన్న నీటి మడుగులలో నీరు నిలవకుండా మట్టి నింపారు. వసతి గృహం ముందు ఉన్న వ్యర్థాలను తొలగించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ఈ వర్షాకాలంలో బాలుర వసతి గృహం పరిసర ప్రాంతాలు, ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల ఆవరణలో ఉన్న ప్రాంతాల్లో కూడా ఎప్పటిప్పుడు నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి తండ్రులు అంటున్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ కూడా రిగా లేదు. ఆశ్రమ ఉన్నత బాటుర పాఠశాల మెయిన్గేట్ పక్కనే పాత భవనం కూల్చివేసిన శిధిలాలతో నిండ ఉంది. పాములు వంటి విషపురుగుల ఆవాసానికి నిలయంగా ఉంది. ఐటిడిఏ పిఓ ఒకసారి ఈ పాఠశాలను సందర్శిస్తే వసతులపరంగా మెరుగుపడే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





## చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్
# పనులలో వేగం పెంచాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచి రైతులకు అందుబాటులోకి తేవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కారాయలయ కాన్ఫరెన్స్ హాల్లో చిన్న కాళేశ్వరం పనుల పురోగతిపై ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ, మేఘ కంపనీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారుప. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులలో వేగం పెంచాలని వీరపూర్ చెరువు మందిరం చెరువు ఆయకట్టు సర్వే పనులను ఆదివారం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. బీరసాగర్ పంపు హౌజ్లో పంపుల మరమ్మత్తులకు కావలసిన పరికరాలను తెప్పించి పనులు పూర్తి చేసి జూలై మాసం చివరికల్ల నీటిని ఎత్తిపోయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంప్ హౌస్ ముంపునకు గురికాకుండా చేపట్టిన రక్షణ చర్యల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి నుండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీరు రావడానికి ఇసుక తొలగింపునకు మైనింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని, బీరసాగర్ పంప్హౌజ్ వద్ద విద్యుత్ సబ్స్టేషన్ పనులు పూర్తి అయ్యాయని, గారేపల్లి పంప్హౌజ్ వద్ద నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్స్టేషన్కు కావలసిన ట్రాన్స్ఫర్మర్స్, మెటీరియల్ తెప్పించి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. మల్హర్ మండలం రుద్రారం చెరువు కట్ట పనులు, గారేపల్లి పంప్హౌజ్ నుంచి ఆదివారం పేటచెరువు వరకు పైపులైను నిర్మాణం పనులు పూరిన చేయాలని ఈసీజన్లో మొదటి విడత పనులు పూర్తి చేసి పంటలకు నీరందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టరన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్సూర్, ఆర్డీవో మంగిలాల్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మహదేవపూర్, కాటారం తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

వరంగల్, జూలై 11, ప్రభాత వార్త :

గోవిందరావుపేట మండలం, పస్రా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల నియామకానికి ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. పరిశీలించారు. కలెక్టర్ పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను పరిశీలించి, అభ్యర్థుల అప్లికేషన్, అక్నాలెడ్జ్మెంట్ కార్డ్, ఫోటో గుర్తింపు కార్డును పరిశీలించి ఫోటో వేలిముద్రలను తీసుకొని పరీక్షలకు అనుమతించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రోజు 24 మంది అభ్యర్థులకు టైపింగ్టెస్ట్ నిర్వహిచడం జరుగుతుందని 20 మినిట్స్ టైపింగ్ టెస్ట్లో టూపింగ్ అక్యురేసీతోపాటూగా కి డిప్రెషన్ పర్ మినిట్ని కొలమానంగా తీఉకోవడం జరిగిందని తెలిపారు. డాక్టర్ చరణ్, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ సిబ్బంది ఆధ్వర్యంలో టెస్ట్ నిర్వహించబడుతుందని ప్రతి ఒక్క క్యాండిడేట్ టైపింగ్ టెస్ట్ రిజల్ట్ని తనకు చూపించి తన సంతకాన్ని తీసుకున్న తర్వాతనే బయటకి పంపిచడం జరుగునని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు కేటాయించిన 13, 14, 15వ తేదీలలో టైపింగ్ పరీక్షలకు హాజరు కావాల్సిందిగా కలెక్టర్ కోరారు. అనంతరం రాఘవపట్నం వంతెనను సందర్శించారు.



# గంజాయి నుండి యువతను కాపాడుకుందాం

## వరంగల్ పోలీస్ కమీషన్ అంబర్ కిషోర్ ఝూ



వరంగల్ క్రైమ్, జులై 11, ప్రభాత వార్త

మత్తు పదార్ధాల నుండి యువతను కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమీషనర్ పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మత్తు పదార్ధాల నియంత్రణ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వరంగల్ పోలీస్ కమీషనర్ అధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ట్రై సిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గంజయి అమ్మకాలు, వినియోగం జరిగే ప్రాంతాల వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు ఇప్పటి వరంగల్ గంజాయికి సంబంధించి నమోదయిన కేసులు, పట్టుబడిన స్మగ్లర్లు, గంజాయి వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ల వారిగా అడిగి తెలుసుకోవడంతో పాటు గంజాయి కట్టడికై తీసుకోవల్సిన చర్యలపై పోలీస్ కమీషనర్ పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని మత్తు పదార్ధాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని, యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని ఇలాంటి యువతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో ఇతర మత్తు పదార్ధాలను గతంలో విక్రయాలు, రవాణాకు పాల్పడిన నేరస్తులతో పాటు, మత్తు పదార్ధాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని. గంజాయి నియంత్రణకై నార్కోటిక్ విభాగం అధికారుల సహకారం తీసుకోవాలని, మనందరం సమన్వయంతో పనిచేస్తూ భవిష్యత్తులో వరంగల్ కమీష నరేట్‌ను గంజాయి రహిత కమిషనరేట్‌గా మారుద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసీపీ రవి, ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్ సైదులు, దేవేందర్ రెడ్డి, తిరుపతి, భీమ్ శర్మ, తిరుమల్ డేవిడ్‌రాజుతో పాటు ఇన్స్‌పెక్టర్లు, ఎస్.ఐ.లు, నార్కోటిక్, సిసిఆర్బి అధికారులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో పురోగతి అవసరం

## నగర మేయర్ గుండు సుధారాణి

## రెవెన్యూ అధికారులతో పన్నుల సేకరణపై సమీక్ష

పోచమ్మ మైదాన్, జులై 11, ప్రభాతవార్త

ఆయా పన్నుల వసూళ్లలో పురోగతి అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లతో రెవెన్యూ సంబంధిత అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. మేయర్ మాట్లడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం పన్ను వసూళ్ల శాతం తగ్గిందని, పన్నుల వసూలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సంవత్సరం నీటి పన్నులు 70 శాతం మాత్రమే నీటి పన్ను వసూళ్లు జరిగాయని, పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రూ.10 లక్షల జనాభా ఉన్న నగరంలో కేవలం ఏడు వందల కమర్షియల్ నల్లా కనెక్షన్‌లు ఉండడం సరికాదని, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని కమర్షియల్ నల్లాను గుర్తించాలని ఆదేశించారు. నూతన అసెస్మెంట్‌లను గుర్తించి బల్దియా ఆదాయం పెరిగేలా చొరవ చూపాలని, నగరంలో ఉన్న ఖాళీ ప్రాంతాలను వీఎల్‌టి విధించి వసూళ్లు జరిపేలా చూడాలని, మున్సిపల్ నిర్మా ణాల్లో అద్దెకఉ కేటా యించిన దుకాణాల్లో క్రమం తప్పకుండా అద్దెలు వసూళ్లు చేయాలన్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌లో గల సాంకేతిక త్వరితగతిన సమ స్యలను పరిష్కరించాలని అన్నారు. బల్దియా నుంచి అను మతులు తీసుకోకుండా అనాధికారిక నిర్మా ణాలకు ఇంటి నంబర్లు ఇవ్వ రాదని, అన్ని ధ్రువ పత్రాలను పరిశీలించిన తర్వాత అవసరం మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అన్ని సరిగ్గా ఉన్నాయని నిర్ధారణ జరిగాక మాత్రమే ఇంటి నంబర్లు మంజూరు చేయాలని రెవెనూనయ ఇన్స్‌పెక్టర్లను ఆదేశించిన మేయర్ రెవెన్యూ అధికారులు ఈ అంశాలపై పర్యవేక్షణ జర పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, రెవెన్యూ అధికారులు యూసపోద్దీన్, సుదర్శన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో కలెక్టర్ పర్యటన

## - మేడారం అభివదిర్ధకి ప్రణాళికరూపకల్పన

## - పారిశుద్ధ్య నిర్వహణకు మెరుగైన చర్యలు



వరంగల్, జులై 11, ప్రభాత వార్త :

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మేడారంలో ఐటిడిఎ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన సమావేశంలో సమ్మక సారలమ్మ దేవాలయం అభివృద్ధి, పారిశుద్ధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, అదరపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేడారం గ్రామం శ్రీసమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు వివరాలు వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ఆలయ పరిధిలో అన్ని ఏరాట్లు చేయాలని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్యాన్ని పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం,క్యూలైన్‌లు మంచే పరిసరాలు పరిశీలించారు.చిలుకల గుట్ట, జంపన్నవాగు, మ్యూజియం,కొంగలమడుగు, రెడ్డిగూడెంలను కలెక్టర్ సందర్శించి రెడ్డిగూడెం వద్దనున్న28 ఎకరాల ప్రభత్వు భూమిని సరేన చేసి హద్దులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వన మహోత్సవంలో జిల్లాను అగ్రగామిగా నిలబెడుదాం

మొదటి పేజి తరువాయి

ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని లేబర్ కాలనీ, ఈఎస్ఐ ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్‌సత్యశారధ, జిడబ్ల్యూఎంసి కమీషనర్ డాక్టర్ అశ్విని తాజీ వాకడే. జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్‌లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంటింటికి మొక్కలు నాటుటకు గాను మంత్రి మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేయం మున్షి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి అప్పటి నుండి ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. గత 29వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వన మహోత్సవం, వజ్రోత్సవం లోగో ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి మన జిల్లా నుండే శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం 20 కోట్ల మొక్కలు లక్ష్యం, జిల్లా లక్ష్యం 24 లక్షలు, కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం జిల్లా మొక్కలు నాటడంతో రెండో స్థానంలో ఉందని, ప్రథమ స్థానానికి చేరుటకు కృషి చేయాలన్నారు. రావి, వెరు, మర్రి, చిందుగా నేరేడు, ఉసిరి, చింతా, వేప, మొదలగు 12 ఫీట్ల ఎత్తుగల మొక్కలను పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు శాండల్ వుడ్ వెదురు ఈత ఆగ్రో ఫారెస్టీ కింద పెంచుకొనుటకు మొక్కలను పంపిణి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సురేష్, జోషి, మారుపల్ల రవి, రామ టేజస్వి శిరీష్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, బల్దియా, అటవీ ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు మెఫ్మా అధికారులు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిదులు పాల్గొన్నారు.




# గురుపౌర్ణమి గోడ పత్రికను ఆవిష్కరించిన సిపి

వరంగల్ క్రైమ్ జులై 11, ప్రభాత వార్త :



వరంగల్ సాయి సేవాదల్ ఆధ్వర్యంలో నిర్వహించబడే గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 21న గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎల్లంబజారు సాయి సేవదల్ మందిరం నిర్వహించబడే గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించ బడుతుందని. ఈ సందర్భంగా ఇరువైనాలుగు గంటల అఖండ ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి ఏక నామ మహాజ్ఞం, షిరిడిలో మాదిరిగా నాల్గు హారతులు,ఉదయం 12 గంటలకు మహా అన్నదానం, సాయంత్రం పల్లకి ఉత్సవం నిర్వహించబడుతుందని సాయి భక్తులు అధిక సంఖ్యలో హాజరయి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి బాబా ఆశీస్సులు పొందగలరని సాయి సేవాదళ్ అధ్యక్షులు ఆరుట్ల శ్రీనివాస్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రమేష్, రవీంద్ర చారి శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కుడా చైర్మన్

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



కుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర రహదారి అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీమల్ రెడ్డి రాంరెడ్డి, శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ కే.నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌలిక సదు పాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియ జేశారు.అనంతరం మాజీమంత్రి కుందూరు జానారెడ్డిని మరియు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల్ల చిన్నారెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు.

# మంత్రితో కలిసి మొక్కలు నాటిన నగర మేయర్, కమిషనర్

పోచమ్మ మైదాన్, జులై 11, ప్రభాతవార్త

వన మహోత్సవంలో భాగంగా గురువారం వరంగల్‌లోని లేబర్ కాలనీ ఈఎస్ఐ ఆస్పత్రి ప్రాంగణంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ, డి. ఎఫ్ఓ అనుజ్ అగర్వాల్‌లతో కలిసి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించడం పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరిఈ బాధ్య అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య కోరల నుంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధి కారులు, సిబ్బందితో పాటు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కు.ని.ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, జూలై 11 ప్రభాతవార్త :*



కుటుంబ నియంత్రణ ఆవశ్యకతపైన విస్తృతస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ పద్ధతులను స్వచ్ఛందంగా పాటించి జనాభా పెరగకుండా ఉండేందుకు ప్రజలు సహకరించాలన్నారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో మన జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేసిన వైద్యసిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లాలో ఉన్న మారుమూల ప్రాంతాలకు ఎస్సీ,ఎస్టీ తండాలలో కుటుంబ నియంత్రణపై ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతీ గర్భిణీకి న్యూట్రిషన్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తూ మొదటి కాన్పుకి రెండోకాన్పుకి మధ్య ఉండాల్సిన గ్యాప్ పైన అలాగే దగ్గర దగ్గర కాన్పువల్ల కలిగే అనారోగ్య సమస్యలను తెలియచేయాలన్నారు. కుటుంబ నియంత్రణకు సంబంధించి ఆపరేషన్ కేవలం స్త్రీలు మాత్రమే కాకుండా పురుషులు కూడా ముందుకు వచ్చి చేయించుకోవాలన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ ఫోకస్‌పెట్టి వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో చైతన్యం కల్పించాలని, కుటుంబ నియంత్రణకు సంబంధించిన ఆపరేషన్‌ల సంఖ్య మరింత పెరిగేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, సర్జన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, వైద్యాధికారులు డాక్టర్ రవిరాథోడ్, డాక్టర్ విష్ణు, సామాజిక ఆదర్శ అధికారి ఎంఎం రహమాన్, నీలిమ, సురేష్, వెంకన్న తదితరులకు బహుమతులను ప్రధానంచేసి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్‌రాజ్, కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్ రవీందర్‌గౌడ్, డాక్టర్ కరుణాకర్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్, డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ భాస్కర్, వైద్యాధికారులు డాక్టర్ తేజ, డాక్టర్ మౌనిక, జయపాల్‌రెడ్డి ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఐలమ్మ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్(స్టేషన్‌ఘన్‌పూర్), జూలై 11 ప్రభాతవార్త :*



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం ఘన్‌పూర్ మండలకేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన క్రమంలో భూస్వాములను ఎదురించి లక్షలాది ఎకరాలు పేదలకు పంఇచన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ లాంటి మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల న్నారు. కార్యక్ర మంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఇతర ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్‌లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉండదు..!

**- కేసీఆర్ ఫామ్‌హౌజ్ నుంచి జైలుకే**

**- కేసీఆర్ 2001తరువాత మీ ఆస్తులు ఎంతో ప్రజలకు చెప్పాలి**

**- కాంగ్రెస్ పాలన బాగుందనే చేరికలు**

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్‌లో ఇక బీఆర్ఎస్‌పార్టీ ఉండదని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో గురువారం జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యువకులు చనిపోవద్దని సోనియాగాంధీ మంచి మనసుతో ప్రత్యేక రాష్ట్రం ప్రకటిస్తే తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకోవాలని కేసీఆర్ డ్రామాలు చేశారని ఆరోపించారు. ఉద్యమకారులకు ద్రోహం చేసినట్లుకేసీఆర్ ఒప్పుకోవాలని, నియంత పార్టీలో ఉద్యమకారులు కన్నీరు కార్చారని, అందుకే ఈ గతి పట్టిందన్నారు. భవిష్యత్‌లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఇక ఉండదన్నారు. 2001 తరువాత మీ ఆస్తులు ఎంతో ప్రజలకు చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేసీఆర్‌పై అసంతృప్తితో భూకబ్జాలు, అవినీతి అక్రమాల సంతృప్తితో ఉండలేక తమ వద్దకు వచ్చి కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌పార్టీలోకి తీసుకోవడం పొరపాటే అని ఇప్పుడు హరీష్‌రావు కేటీఆర్ అన్నారని, ఇది కేవలం ప్రజలలో సానుభూతి పొందడం కోసమే వారు ఆడే నాటకం అన్నారు. ప్రజలకు మేలు జరిగే విధంగా ఎమ్మెల్యేలను మా పార్టీలోకి తీసుకుంటే ఏమవుతుందని గతంలో కేసీఆర్ వెటకారంగా అన్నారని, కానీ ఈరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌పార్టీలోకి వస్తుంటే పద్ధతి కాదంటూ ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనకు అవసరం ఉన్నప్పుడు ఒకరకంగా ప్రజలు ఛీ కొట్టి ఇంటికి పంపిస్తే అదేఫామ్ హౌస్‌లో కూర్చొని కాంగ్రెస్‌పార్టీ మా ఎమ్మెల్యేను తీసుకోవడం పద్ధతి కాదని మాట్లాడుతున్నాడన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ నియంత పాలన, కుట్రలు, కుంతంత్రాలు అసహ్యాంకుంటు ఒక్కొక్కరు కాంగ్రెస్ పరిపాలన బాగుందని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. నిజమైన పద్ధతిలో మోసపూరితమైన పరిపాలన అర్థం చేసుకునే ప్రజాపాలనతోనే కాంగ్రెస్‌కు వస్తున్నారని, ఈవిషయంలో కేటీఆర్, హరీష్‌రావు, కేసీఆర్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించి వద్దని చెప్పిన వారిని వారి వద్ద డబ్బులు తీసుకుని మంత్రి పదవులు, చైర్మన్ పదవులు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని ఆరోపించారు. అదేవిధంగా తెలంగాణ అభివృద్ధికోసం ఢిల్లీకి కేటీఆర్, హరీష్‌రావు వెళ్లలేదని, కవిత బెయిల్‌కోసం పైరవీలు సాగించేందుకు మాత్రమే వెళ్లారని, కుంభకోణం చేసిన కవితను విడిపించుకునేందుకు ప్రయత్నం అని ఆరోపించారు. జనగామలో 2019లో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంకు ఒక ఎకరం ఇవ్వగా అందులో అర ఎకరం భూమి కబ్జాపెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ భూమికి సంబంధించిన అర ఎకరం భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన పతీహామీ నెరవేరుస్తున్నామని, ఆగస్టు 15వరకు ప్రతీ రైతుకు రుణమాఫా చేయబోతున్నామన్నారు. ఐతే 15లోగా రుణమాఫీ చేస్తే హరీష్‌రావు రాజీనామా చేస్తామన్నారని, హరీష్‌రావు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇక పల్లా దొంగ ఓట్లకు సంబంధించి నిరూపిస్తామని, అవసరం ఉంటే చౌరస్తాకు తీసుకరండి నిరూపించుకోలేక పోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. ఈ విషయమై టీఆర్ఎస్ నాయకులు స్వీకరిస్తే చర్చకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి నేరుగా జైలుకే వెళ్లుతారని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలుచేయాలి

**-న్యాయవాదిపై దాడిపట్ల విధులబహిష్కరణ నిరసన**

*జనగామ టౌన్, జూలై 11 ప్రభాతవార్త :*



న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, ఇప్పటివరకు న్యాయవాదులపై దాడులుచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలగందుల చంద్ర ఋషి ఆధ్వర్యంలో న్యాయవాదులు తీర్మానించారు. ఇటీవల సిద్దిపేట, వరంగల్, భద్రాచలంలో న్యాయవాదులపై జరిగిన దాడులు, పోలీసుల అవమానకర చర్యలు, అక్రమ కేసులను బనాయించిన వైఖరిని నిరసిస్తూ జనగామ కోర్టులో గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలగందుల చంద్ర ఋషి ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు గేటు వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా న్యాయవాదులపై పోలీసుల జులుం నశించాలని, చట్టాని ఉల్లంఘించిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం కోర్టు సమావేశ హాలులో జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలగందుల చంద్ర ఋషి మాట్లాడారు. అనంతరం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, ఇప్పటివరకు న్యాయవాదులపై దాడులు చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్.సిద్దులు, సీనియర్ న్యాయవాదులు జాన్‌రెడ్డి, నాగరాజుశర్మ, శ్రీరాం శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణస్వామి, పానుగంటి శ్రీనివాస్, యుగంధర్, సిద్దిరాములు, రామకృష్ణ, రాజశేఖర్, మన్నె సత్తయ్య, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొమ్మూరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తీసుకుని వచ్చిన స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా జనగామ మండలంలోని శామీర్‌పేట, యశ్వంతాపూర్, పెంబర్తి, సిద్దెంకి, ఓబుల్‌కేశ్వాపూర్, గోపిరాజుపల్లి, వడ్లకొండ గ్రామాలలో సీసీరోడ్ల నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సంకటి యాదగిరి, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్‌రెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, దాసరి శేఖర్, చిర్ర హన్మంతరెడ్డి, మహేందర్‌రెడ్డి, అంబాల ఆంజనేయులు గౌడ్, ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- పెంబర్తిలో అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు..:**

అభివృద్ధి కార్యక్రమాలకు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శంకుస్థాపన చేస్తుండగా బీఆర్ఎస్‌పార్టీ మాజీ ఉపసర్పంచ్ భర్త చిన్నబోయిన రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుని ఏ హోదాలో శంకుస్థాపన చేస్తున్నారని, ఈ కార్యక్రమాలు ఎమ్మెల్యే గానీ లేదా స్పెషల్ ఆఫీసర్‌ల ద్వారా, మాజీ సర్పంచ్‌ల ద్వారా చేయాలని తెలుపగా, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా నిధులు తెచ్చాను కాబట్టి నేనే చేస్తాను అని తెలుపడంతో వారు అక్కడినుంచి వెళ్లిపోవడం గమనార్హం.

# గిరిజన దంపతులను హత్య చేసిన నాగరాజుని ఉరి తీయాలి

నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త

గిరిజన దంపతులను హత్య చేసిన నాగరాజుని ప్రజాక్షేత్రంలో ఉరి తీయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ మరియు రాష్ట్ర కార్యదర్శి భూక్య జగన్ నాయక్ అన్నారు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండాలో గిరిజన దంపతులు బానోతు శ్రీను భార్య బానోతు సుగుణ ఇంటి బయట నిద్రిస్తుండగా మేకల నాగరాజు అలియాస్ బన్నీ రాత్రి రెండు గంటల సమయంలో మారణ ఆయుధాలతో ఇంటికి వెళ్లి వారిని హత్య చేశాడు.ఇద్దరినీ గొంతు కోసి చంపేశాడు.ఇటువంటి దుర్మార్గుడిని ప్రజాక్షేత్రంలో ఉరితీయాలని వారు డిమాండ్ చేస్తున్నామన్నారు. అమాయక గిరిజనులపై దాడి చేసి హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించి గిరిజన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని న్యాయం చేయాలని కోరారు.ఈ హంతకున్ని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ఆదివాసీ గిరిజనులపై రోజు ఓ సంఘటన



ఎక్కడో ఒక ప్రాంతంలో మానభంగాలను హత్యలను కట్టడి చేయవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నావన్నారు. గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే 16 చింతల తండాలో జరిగిన జంట హత్యలపై సమగ్ర విచారణ జరిపించి హంతకులను చట్ట పరిధిలో శిక్ష పడే విధంగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త



నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతనంగా ఎంపికైన పాలాయి శ్రీనివాస్ నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)ను గురువారం సందర్శించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ను కలిశారు మరియు కళాశాల అభివృద్ధి గురించి తెలుసుకున్నారు.ప్రిన్సిపాల్ కళాశాలలో విద్యార్థులు అభివృద్ధి కొరకు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.తెలంగాణ రాష్ట్రములో గ్రామీణ ప్రాంతంలో న్యాక్ ఏ గ్రేడ్ మరియు అటానమస్ హోదా పొందిన మొదటి కళాశాల నర్సంపేట డిగ్రీ కళాశాల అని తెలిపారు.ఈ విజయం పొందడం పట్ల పాలాయి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ను మరియు కళాశాల సిబ్బందిని అభినందించి సంతోషం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతం విద్యార్థులు కళాశాలలో చేరి తమ ఉజ్వల భవిష్యత్తుకు బాట వేసుకోవాలని సూచించారు.కళాశాల అభివృద్ధి మరియు విద్యార్థుల ప్రయోజనం కొరకు తాను ఎల్లప్పుడు తన సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాలాయి శ్రీనివాస్ను పుష్పంగుచ్ఛం మరియు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ ఏ శ్రీనాథ్, స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డాక్టర్ ఐ శివనాగ శ్రీను, యల్ సత్యనారాయణ, డాక్టర్ బి విష్ణు కుమార్, యం.సమ్మయ్య, డాక్టర్ లకన్సింగ్, యం నరేందర్, డాక్టర్ టి సుమతి, డాక్టర్ యం శైలజ, డాక్టర్ బి రమేష్, సి త్యాగయ్య, డాక్టర్ పూర్ణచందర్, వీరన్న, ఆర్ కుమారస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో మరమ్మత్తులు

నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు వరంగల్ రోడ్డులో గల పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం బోనాల పండుగ సందర్భంగా ముదిరాజ్ కుల పెద్దలు ఆలయంలో వర్షపాతంతో అసౌకర్యంగా ఉన్నదని వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్కి తెలపడంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్ మున్సిపల్ అధికారులకు తెలియపరిచి దేవాలయ పరిసర ప్రాంతంలో డస్ట్తో కూడిన చిప్స్ పోయించారు.అదేవిధంగా మున్సిపల్ సిబ్బందిచే అక్కడ పరిసరాలను శుభ్రంగా చేయించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ముదిరాజ్ కుల పెద్దలు ఎదరబోయిన రామస్వామి, లక్క నరేందర్, కొలువుల నరేష్, గిరబోయిన సురేష్, కొలువుల శివయెల్లయ్య, మండల మధుసూదన్ తదితరులు పాల్గొని వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఏఈ, ఇతర సిబ్బందికి ధన్యవాదాలు కృతజ్ఞతల తెలియజేశారు.



## పెండింగ్ స్కాలర్షిప్స్ను విడుదల చేయాలని మంత్రికి వినతి

నర్సంపేట,జులై 11, ప్రభాతవార్త



పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని మరియు సైనిక్ స్కూల్ వరంగల్ జిల్లాకు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖకి ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏబివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.సమస్యలపై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారు.అనంతరం విద్యార్థి నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదెళ్ల శరత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, ఏబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ 7900 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వలన విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వలేకపోవడం వలన విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని అన్నారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలలో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలతో పాటు సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందంచే విధంగా చూడాలని కోరారు.అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల కో ఆర్డినేటర్(ఆర్సిఓ) మనోహర్ రెడ్డి మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల స్పందించకపోవడం మరియు కార్యాలయంలో అందుబాటులో ఉండకపోవడం విద్యార్థి సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేని పరిస్థితిలో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఘనంగా కుమార షష్టి పూజలు

నెక్కొండ, జులై 11, ప్రభాతవార్త



నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం కుమార షష్టి పూజలు ఘనంగా జరిగాయి.ఆలయంలో కొలువుదీరిన శ్రీ నాగేంద్ర శ్రీ పల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి కుమార షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రీ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం చేసి అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వర సేవా సమితి ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం బాధ్యులు దొడ్డ విజయ్ కవిత, గుమ్మడవల్లి లక్ష్మీనారాయణ స్వరూప, గన్ను సత్యనారాయణ, నంగునూరి శైలజ, గందె సుచరిత, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త



హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో వైద్యా ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహని గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిశారు.నర్సంపేట నియోజకవర్గంలో గల పలు సమస్యలను వివరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

## పాఠశాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

-చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకృష్ణ

చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త




ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకృష్ణ అన్నారు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థుల తలిదండ్రులు మరియు గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసి సమావేశానికి చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ పాఠశాలలో భవనాలు త్వరలోనే పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని వారు అన్నారు.తాత్కాలికంగా రెండు నెలలు పాఠశాలను మూసి ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టల్కుగాని, రైతు వేదికలో గాని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్ద ముందు ఉంచారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తల్లిదండ్రులు మాట్లాడుతూ హాస్టల్ గ్రామానికి చివరిగా ఉందని అందులో ఎక్కువ శాతం పాములు, తేళ్లు విషపురుగులు ఎక్కువ తిరుగుతున్నాయని,రైతు వేదికలో కనీస సౌకర్యాలు లేవని వారు కోరారు.ఈ సందర్భంగా జెడి బాలకృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు సమక్షంలో జరిగిన తీర్మానాన్ని రాతపూర్వకంగా ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంఈఓ, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి భాషమియా, కార్యదర్శి పరికి మధుకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, గొల్లపల్లి స్వామి, ప్రశాంత్, మడ్డి కుమారస్వామి, గర్నపెల్లి రాజు, పులి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్లైన్కు మరమ్మత్తులు చేపట్టిన అధికారులు

-వార్త కథనానికి స్పందన

దుగ్గొండి, జులై 11, ప్రభాతవార్త



ఇటీవల మంచినీటి కులాయికి సంబంధించిన పైప్లైన్ లీకేజి కావడంతో అది గమనించిన ప్రభాతవార్త లీకేజి పైప్లైన్ మరమ్మత్తులు గురువారం ప్రచురితమైనది. దీంతో కథనానికి స్పందించిన అధికారులు, వెంటనే కులాయి పైప్లైన్ను మరమ్మత్తులు చేపట్టారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో గ్రామస్తులు ప్రభాతవార్తను అభినందించారు.

# ఆర్డీవో కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ పై అనుమానాలు...!

**-ప్రమాదవశాత్తు జరిగిందా...కావాలనే ఎవరేనా చేశారా...?**

**-దర్గమైన పత్రాలలో కాళేశ్వరం మేడిగడ్డ, సింగరేణి, కేటీపిపి భూముల పత్రాలు...!?**

*భూపాలపల్లి/భూపాలపల్లి రూరల్, జూలై 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి



షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ సంఘటనలో కార్యాలయంలోని బీరువాలో ఉన్నటువంటి సుమారు 15 ఫైల్స్ భూసేకరణ పత్రాలు దగ్ధం అయినట్లు సమాచారం. అర్ధరాత్రి జరిగిన ఘటనపై గురువారం పోలీస్ స్టేషన్‌లోఆర్డిఓ కార్యాలయ సిబ్బంది ఫిర్యాదు చేశారు. దగ్ధమైనవ పత్రాలలో కాళేశ్వరం, మేడిగడ్డ, సింగరేణి, కేటిపిపిలో భూములకు చెల్లించే విలువైన పత్రాలు ఉన్నాయి. అధికారులు మాత్రం సాఫ్ట్ కాపీలు కంప్యూటర్, ఆన్‌లైన్‌లో భద్రంగా ఉన్నట్లు తెలిపారు. కానీ ఈ ప్రమాదరం ప్రమాదవశాత్తు జరిగిందా...? లేదా కావాలని ఎవరైనా చేశారా...అనే కోణంలో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. జిల్లాలోని ముఖ్యమైన కాళేశ్వరం, జెన్‌కో సింగరేణి భూములలో కొంతమంది అధికారులు లక్షల కోట్ల రూపాయలు అవకతవకలు జరిపారని, విలువైన పత్రాలను కావాలని ఎవరైనా దగ్ధం చేశారా అని పలువురు చర్చించుకోవడం కొసమేరుపు.



జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## మాజీ సర్పంచ్ సాయి సుధను పరామర్శించిన ఎంపీ కావ్య

*చిట్యాల, జూలై 11, ప్రభాతవార్త*



మండలంలో నవాబుపేట గ్రామ మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య గురువారం ఆస్పత్రికి వెళ్లి పరమర్శించారు. మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య హైదరాబాదులోని ర్యానో ఆసుపత్రికి వెళ్లి పరమార్శించారు. వైద్యులను అడిగి సాయి సుధా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీ కడియం కావ్య వృత్తిరీత్యా వైద్యురాలు కావడం విశేషం ఆమె వెంట సాయి సుధా కుటుంబ సభ్యులు ఉన్నారు. సాయి సుధాకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరినట్లు తెలిసింది. అధైర్య పడవద్దని ఆమెకు ఎంపీ ధైర్యం కల్పించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా త్వరగా కోలుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు

*చిట్యాల, జూలై 11, ప్రభాతవార్త*



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ 52వ పుట్టినరోజు వేడుకలను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శిశుమందిరి విద్యార్థిగా తన ప్రస్థానం మొదలుపెట్టి కార్యకర్తగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, కరీంనగర్ ఎంపీ నుండి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎదిగారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి తెలంగాణలో పార్టీ అభివృద్ధికి బాటలు వేసిన వ్యక్తి అని కొనియాడారు. మంత్రి బండి సంజయ్ ఆశయ బాటలో బిజెపి నాయకులు, కార్యకర్తలు స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చెక్క నరసయ్య, కామెడి నారాయణరెడ్డి, గుండా సురేష్, పంచిక మహేష్, గజనాల రవీందర్, మందల రాఘవరెడ్డి, చింతనిప్పుల దశరథం, శ్రీహరి, మైదం శ్రీకాంత్, రాయిని శ్రీనివాస్, గోపగాని స్వామి, రంగుల తిరుపతి, సారంగపాణి, అశోక్, జన్ను రమేష్, మొగిలి, వల్లాల ప్రవీణ్, బుర్రి తిరుపతి, చింతల రాజేందర్, బుర్ర రణధీర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటికే 1వగని వద్ద కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*




సింగరేణి డైరెక్టర్ పా ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో గురువారం కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రతి ఉద్యోగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవటం కోసం ఈ కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ వెంకట్రావు, సేఫ్టీ ఆఫీసర్ ఎస్ఎస్ పాండే, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్ సాధన్, డిప్యూటి మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తూకారాం తెలిపారు.

## స్కౌట్ డెన్‌లో మొక్కలు నాటిన రోవర్స్

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీ స్కౌట్ డెన్‌లో గురువారం స్కౌట్ రోవర్స్ మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్కౌట్ డెన్‌లో మొక్కలను పెంచటంలో భాగంగా ఆర్ఎస్ఎల్ డి సంజీవరావు, ప్రోగ్రాం లీడర్స్ వివిస్ రావు, తిరుపతి తదితరులు మొక్కలు నాటడం జరిగింది.

## ఇటీవలే మృతి చెందిన ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు

*కాటారం, జూలై 11, ప్రభాతవార్త*



గారెపల్లి గ్రామానికి చెందిన దిండు రవికుమార్ అనే ఫోటోగ్రాఫర్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న రవి కుటుంబానికి రూ. 30వేల ర్థిక సహాయం అందించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు ఏండి రఫీ, కాటారం మండల ఫోటో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు కనుకుల శివ, ఈర్నాల సుమన్, రాజేంద్రప్రసాద్, గుమ్మడి సందీప్, మేకల రమేష్, సత్యం, రాజబాబు, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు ఆర్థిక సహాయం అందించిన వారిలో ఉన్నారు.

# 487 రోజులుగా మంచం పట్టిన గీతా కార్మికుడు

**-తాడిచెట్టు పైనుండి పడి ప్రమాదం**

**-విరిగిన నడుము..స్పర్శ లేని కాళ్లు**

**-ఊహించని దైన్యస్థితికి కుటుంబం**

**-అపన్న హస్తం కోసం ఎదురుచూపు**

**-ఆగిపోయిన పిల్లల చదువు**

**-మంచానికే పరిమితమైన గీతా కార్మికులు గట్టయ్య**

**-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు...!!!**

*చిట్యాల, జూలై 11, ప్రభాతవార్త*

విధి వక్రీకరించింది...నమ్ముకున్న వృత్తి నట్టేట ముంచింది. భగవంతుగాడు బ్రతికించాడు...చావలేక బ్రతకలేక మంచానికి పరిమితమై విగతా జీవిగా మారిన ఓ గీతా కార్మికుడి ఉదాంతం మనుషులను కలిసివేస్తుంది. హృదయ విదారకరమైన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన గుర్రపు గట్టయ్య(45) అనే గీతా కార్మికుడు గీత వృత్తిని నమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తూ కాలం



వెల్లదీస్తున్నాడు. ఈ క్రమంలో తాను నమ్ముకున్న గీతావృత్తే తనకు శాపంగా మారింది ప్రతి సీజన్ లో నాణ్యమైన కల్లు తీస్తు గ్రామస్తుల మన్ననలు పొందారు. ఈ క్రమంలో గత ఏడాది మార్చి 13 అతనికి అచ్చి రాలేదు ఆరోజు నుండి నేటి వరకు సుమారు. 487 రోజులుగా అతడు మంచానికి పరిమితమై జీవచ్ఛవంలా బతుకిడుస్తున్నాడు. తన వృత్తిలో భాగంగా మార్చి 13న తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో గట్టయ్య నడుము విరిగి కాళ్లకు పూర్తిగా స్పర్శ కోల్పోయాడు. ఉన్న ఎకరం భూమి అమ్మి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికి అతనికి ఎలాంటి కదలికలు రాలేదు.. ఏడాదిన్నరగా భార్య పిల్లలపై ఆధారపడి కాలం ఈడుస్తున్నాడు. డిగ్రీ చేసే కుమార్తె, ఇంటర్మీడియట్ చదివే పిల్లలు చదువు మానీ తల్లితో కూలి పనికి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. గీతా కార్మికులకు అందించే ఎక్స్‌గ్రేషియా దావాఖానాకు వెళ్లే ఖర్చులకు కూడా సరిపోలేదు. ఈ పరిస్థితిలో గట్టయ్య కుమార్తె పెళ్లి ఈడుకు వచ్చింది కుమార్తె వివాహం, భార్య పిల్లలకు పోషణ తల్లికి అతి భారంగా మారింది. మంచం పై కదలలేని స్థితిలో ఉన్న గట్టయ్యకు పరిచర్యలు చేయడానికి, కూలీ పనులకు వెళ్లడానికి కుటుంబం నానా తంటాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నెలసరి మందులు సైతం తీసుకోలేని దుస్థితికి చేరింది. సదరన్ సర్టిఫికెట్ పొందినప్పటికి ప్రభుత్వం నేటి వరకు పింఛన్ మంజూరి చేయలేదు. అతనికి ఎలాంటి వాహనం కూడా అందించకపోవడం దురదృష్టకరం...ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు గట్టయ్య సైన్య పరిస్థితిని ఆలకించి తనను ఆదుకోవాలని అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. మానవత్వం ఉన్న ప్రతి వ్యక్తి గట్టయ్య దీనస్థితిని ఆలకించి అతని పరిస్థితికి ప్రభుత్వానికి చేయవేయాలని గట్టయ్య, అతని కుటుంబ సభ్యులు చేతులెత్తి వేడుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహాయజ్ఞంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

*భూపాలపల్లి, జూలై11, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 11 రోజుల పాటు నిర్వహించే శ్రీ అష్టముఖ గంభబేరుండా లక్ష్మీనర్సింహ సుదర్శన మహాయజ్ఞంలో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి పాల్గోని పూజలు నిర్వహించారు. మొదటి రోజు అంగరంగ వైభవంగా ప్రారంభం కాగా తీర్థ ప్రసాదాల వితరణతో యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు.

# నర్సరీ చట్టం నిబంధనలు పాటించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుడు**



మహబూబాబాద్,జూలై11,ప్రభాతవార్త

జిల్లాలో నర్సరీదారులు నర్సరీ చట్టం యొక్క నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుడు తెలిపారు. గురువారం ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతువేధిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులు మిర్చి, కూరగాయలు, ఉల్లి తదితర సుగంధ ద్రవ్యాలు మొదలైన పంటలకు విత్తనం బదులుగా నారు మొక్కలను స్థానిక నర్సరీలో కొనుగోలు చేసి సాగు చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం కల్తీ నారును అరికట్టి ఆరోగ్యకరమైన నారును రైతులకు తెచ్చేవిధంగా ఉద్యానశాఖ ద్వారా నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు క్రమబద్ధీకరణ చట్టం 2017అమలు కొరకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే నర్సరీలో పెంచాలని సూచించారు. నర్సరీదారులు నర్సరీలను ఉద్యాన శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని నారును నర్సరీ చట్టం ప్రకారం పెంచాలన్నారు. గతేడాది జిల్లాలో 82నర్సరీలు అనుమ తులతో నిర్ణయించబడ్డాయని గతంలో నిర్వహించిన నర్సరీలు రెన్యూవల్ చేయించు కోవాలని, నూతనంగా నర్సరీలు ఏర్పాటు చేసుకున్న వారు అనుమతుల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన నర్సరీదారులపై జివో నెం.8 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న నర్సరీ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు, అధికారులు రాకేష్, అనితశ్రీ, నర్సరీదారులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## వేధింపుల కేసులో భర్తకు 10ఏళ్ల జైలు శిక్ష

**-తీర్పు వెలువరించిన మానుకోట జిల్లా కోర్టు**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై11,ప్రభాతవార్త

జిల్లాలోని డోర్నకల్ మండలం సుభాష్ స్ట్రీట్‌కు చెందిన గొల్లపల్లి ఆగ్నేష్ గోంషా బుజుక్షో అను వివాహిత తన భర్త గొల్లపల్లి ప్రవీణ్ వేదింపులకు గురిచేస్తున్న కారణంగా 2019లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా పుచ్చకాయల బేబి రాణి ఆశావర్కర్ ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా గురువారం కేసు కోర్టుకు రాగా జిల్లా కోర్టు జడ్జి పి.చంద్రశేఖరప్రసాద్ గొల్లపల్లి ప్రవీణ్ అనే యువకునికి 10ఏళ్లు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారు.

## రాష్ట్ర టిజిఐఐసి కార్పోరేషన్ చైర్మన్‌గా నిర్మలజగ్గారెడ్డి

మహబూబాబాద్,జూలై11,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర టిజి ఐ.ఐ.సి కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన నిర్మలజగ్గారెడ్డిని హైద్రాబాద్‌లో గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్‌నాయకులు ఉన్నారు.

## గ్రూప్-I మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

మహబూబాబాద్ రూరల్,జూలై11,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష కొరకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.పి.వి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులతీ నెల 19లోగా టిజిబిసిస్టడిసర్కిల్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. హైద్రాబాద్, ఖమ్మం జిల్లాల్లో 75రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి సెంటర్‌కు 150మంది చొప్పున శిక్షణ ఇస్తున్నట్లు కోచింగ్ వ్యవధిలో ప్రతి అభ్యర్థికి నెలకు రూ.5వేల చొప్పున స్టైఫండ్ మంజూరి చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 040-24071178ను సంప్రదించాలన్నారు.

## పోడు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశం

బయ్యారం,జూలై11,ప్రభాతవార్త

పోడు సమస్యలను పరిష్కరించాలని ఫారెస్ట్ అధికారులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారిని కలసి బయ్యారం మండలం కాచనపల్లి గ్రామంలో ఉన్న పోడు సమస్యలను వివరించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం సొసైటి చైర్మన్‌లు దుర్గప్రసాద్, మూల మధుకర్‌రెడ్డి, కోడి అరుణ్‌కుమార్‌యాదవ్, మిర్యాలపెంట మాజీ ఎంపిటిసి సనప సోమేష్, పూసం రమేష్, భూక్య నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



## వందశాతం ఫలితాలకు కృషిచేయాలి

మహబూబాబాద్‌రూరల్,జూలై11,ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాదించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గురువారం మండలంలోని పర్వతగిరి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మెనూ ప్రకారం భోజనం వండుతున్నారా అని ఏజెన్సీవారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో పదొవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. చదువులో వెనుకబడిన ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గైర్హాజరయ్యే విద్యార్థులను వారి తల్లిదండ్రులతో మాట్లాడి కారణాలను తెలుసుకొని రికార్డు నమోదు చేయాలన్నారు. రాబోయే పదొవతరగతి పరీక్షలకు ఇప్పటి నుండే ప్రణాళికలు తయారుచేసి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఉత్తమ ఫలితాల కొరకు ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సిహెచ్‌సిలో వైద్యులు వైద్యసిబ్బందిని నియమించాలి

గార్ల, జులై11 ప్రభాతవార్త:



జిల్లాలోని గార్లమండల కేంద్రంలోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్యసిబ్బందిని నియమించి మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ జిల్లా వైద్యశాఖాదికారిని కోరారు. గురువారం జిల్లాకేంద్రంలోని జిల్లావైద్యశాఖాధికారిని డాక్టర్ బి కళావతిబాయిని కలుసుకొని ఆసుత్రిలో వైద్యుల కొరత, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. ఆసుపత్రిలో సరిపడ వైద్యులు, వైద్యసిబ్బందిని నియమించి రోగులకు కావాల్సిన సదుపాయాలు కల్పించి నాణ్యమైన మెరుగైన వైద్యం అందించుటకు కృషి చేయాలని కోరారు. ఇల్లందు వ్యవసాయమార్కెట్ కమిటి మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, స్థానిక వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, తదితరులున్నారు.

## మున్సిపల్ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

మహబూబాబాద్,జూలై11,ప్రభాతవార్త



మున్సిపల్ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని మున్సిపల్ ఎంప్లాయిస్ జిల్లా నాయకులు సింగు రమేష్, పుచ్చకాయల నాగరాజులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఉద్యోగులతో కలసి వరంగల్ రిజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మసూద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జివో నెంబర్ 80కి సంబందించి బదిలీలు, అర్హత కలిగిన ఉద్యోగులకు ఖమ్మం, వరంగల్ కార్పోరేషన్స్‌లో సాధారణ బదిలీలు, పదోన్నతులలో కూడా అవకాశం కల్పించాలని కోరారు. జూనియర్, సినియర్ అసిస్టెంట్ పదోన్నతులు ఇచ్చి వారి సీనియారిటికి నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందిచిన రీజినల్ డైరెక్టర్ అన్ని క్యాటగిరిలో బదిలీలు నిర్వహిస్తామన్నారు. బదిలీలో యూనియన్ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ప్రభాకర్, ఉపాధ్యక్షుడు బట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మరిపెడ,జూలై11,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త చట్టాలపై ప్రజలు అవగాహన కల్పించుకోవాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.హతిరాం అన్నారు. గురువారం మండలంలోని బుర్హాన్‌పురం శివారు వచ్చుతండాలో జిల్లా ఎస్పి ఆదేశానుసారం మరిపెడ ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాలతో పాటు మారుమూల తండాలలో బాల్యవివాహాలు ప్రొత్సహించొద్దన్నారు. బాల్యవివాహాలతో ఇటు పిల్లలకు, అటు తల్లిదండ్రులకు అనేక ఇబ్బందులతో పాటు ఆర్థికంగా, శారీరకంగా నష్టపోతారన్నారు. నేటి కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా జరుగుతున్నందున వాటిపై అవగాహన కల్పించుకోవాలన్నారు. అదేవిధంగా నూతన చట్టాలపై అవగాహన పెంచుకున్నట్లైతే నేరాలకు ఎవరు పాల్పడరన్నారు. కొత్తచట్టాలు అతికఠినంగా ఉన్నాయని ఎంతటి వారినైనా తప్పుచేస్తే సహించేది లేదన్నారు. చట్టనికి లోబడి ప్రతి ఒక్కరు తమ జీవితాలను సంతోషంగా గడుపుకోవాలన్నారు. ఈ దాడుల్లో సెకండ్ ఎస్సై సంతోష్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

**వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

తొర్రూరు,జులై 11,ప్రభాతవార్త



తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే ఎస్‌ఎస్‌సి రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసే ట్యాంక్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలో 27 కోట్ల 42 లక్షల రూపాయల వ్యయంతో మంచినీటి సరఫరా కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పట్టణ కేంద్రంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ తో పాటు పలు అభివృద్ధి పనులకు దాదాపుగా 62 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వాటిని త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకొస్తామని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పాలకుర్తి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని దీనికి సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని అన్నారు. త్వరలోనే పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి మిగిలిన పనులను పూర్తి చేయించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు భూసాని రాము నరుకుటి గజానంద్, కొలుపుల శంకర్ రోజా ప్రభుదాస్ నాయకులు పెదగాని సోమయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు నుంచ సంతోష్, తూనం శ్రావణ్, సురేష్, గంజి విజయపాల్‌రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, బిజ్జాల అనిల్, శంకర్, బిక్షం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## మొదలైన పీరీల సందడి

ఇనుగుర్తి,జులై 11, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో గురువారం మొహరం పండుగ సందర్భంగా పీరీల పండుగ కోలాహలంగా సాగుతుంది. కుల మతాలకు అతీతంగా గ్రామంలోని బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన మందిరంలో పీరీలను 9రోజులు గ్రామ ప్రజలు పీరీలకు నిల్లారబోసి తమ మొక్కులుగా కుడుకులు, పూల దండలు, సైదాకు దండలు వేస్తారు. ఈ కార్యక్రమంలో బొలగాని యాకన్న, భూక్య బాలాజీ, ఉష లక్ష్మన్ నాయక్, గుండాల దర్గస్వామి, శోభన్, మేడగోని శ్రీను, మునిగంటి రాజు, హనుమ, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల ధర్నాను విజయవంతం చేయాలి

నర్సింహులపేట,జులై 11, ప్రభాతవార్త

18న ఇందిరాపార్కు వద్ద నిర్వహించే బ్రాహ్మణుల ధర్నాను విజయవంతం చేయాలని భాజపా ధార్మిక రాష్ట్ర నాయకులు అన్నవజ్జల సూర్యప్రకాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌కు రూ.వెయ్యికోట్లు కేటాయించి చైర్మెన్, సభ్యుల పదవులను వెంటనే నియమించాలని కోరుతూ చేపట్టె ధర్నాలో బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తొర్రూరు,జులై 11,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని గురువారం బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి రైతులకు అనేక హామీలను ఇచ్చి తీరా గద్దెనెక్కి ఏడు నెలలు కావస్తున్నా ఇంత వరకూ హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారు. అని విమర్శించారు. ఖరీఫ్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇంత వరకూ రైతు భరోసా క్రింద రైతులకు హామీ ఇచ్చిన మేరకు రూ.15వేలు చెల్లించకుండా కమిటీల పేరుతో, ప్రజాభిప్రాయం పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు అని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ అంటూ రైతులతో ఓట్లేయించుకుని డిసెంబర 9న రైతు రుణాలు మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి మళ్ళీ మాటమార్చి ఆగస్టు 15 అంటూ దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి కాలం వెళ్లదీస్తూ రైతాంగాన్ని మరోసారి మోసం చేస్తున్నారు అని, కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇస్తానని హామీ మీద హామీలను ఇచ్చి రైతులను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ సర్కార్‌కే రైతుల ఉసురు తగులుతుందని అన్నారు, ఎద్దేవా రైతు కమీషన్ ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా ఎరువులు అందించాలని, నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా, మండల, వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, కాగు నవీన్, గంధం రాజు, పుప్పుశెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్, నూకల నవీన్, శ్రీనివాస్ చారి, శీలం శ్రీనాథ్, భాస్కరా చారి, నాగేష్, తేజస్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై జగదీశ్వర్ పై చర్యలు తీసుకోవాలి : ఎల్‌హెచ్‌పిఎస్

తొర్రూరు,జులై 11,ప్రభాతవార్త



అకారణంగా లంబాడీ యువకుడిపై చేయి చేసుకున్న తొర్రూరు ఎస్సై జగదీశ్వర్ పాలకుర్తి ఎమ్మెల్యే పిఏ పై తక్షణమే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వెలికట్టే గ్రామానికి చెందిన మాలోతు సురేష్ నాయక్ విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ, లంబాడి హక్కుల పోరాట సంఘంలో జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం సోషల్ మీడియాలో సురేష్ బాబు ఎమ్మెల్యే పిఏను ప్రశ్నించాడు. ఎమ్మెల్యే పిఏ ని నన్నే ప్రశ్నిస్తావా అంటూ ఎస్సై ముందే సురేష్‌ను భయభ్రాంతులకు గురిచేసి, చెప్పరాని బూతులు తిడుతూ, నీ అంతు చూస్తా అంటూ బెదిరించడం జరిగిందన్నారు. ఈ విషయంపై ఎస్ఐ, సురేష్ ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అకారణంగా దారుణంగా కొట్టడం దారుణం అన్నారు. నేను కొటినట్టు బయట చెప్తే నువ్వు మిగలవు అంటూ ఎస్సై బెదిరించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. అసలు కొట్టే హక్కు ఎస్‌సకి ఎవరు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు లంబాడీ యువకుడి పై చేయి చేసుకోవడమే కాకుండా, బండ బూతులు తిట్టిన ఎస్సై, తక్షణమే పోలీసు అధికారులు స్పందించి విచారణ చేపట్టి ఎస్సై ను సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్, జిల్లా నాయకులు శ్రీనునాయక్, సేవాలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, ఎంసిపిఐ జిల్లా నాయకులు అరుణ్ నాయక్, ఎల్‌ఎస్ఓ జిల్లా నాయకులు శివశర్మ నాయక్, రాములు, రాజేందర్, రవి, సరోజ, ధ్వలి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వేలంపాటకు నోటీస్

చిన్నగూడూరు,జూలై11,ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఆకేరువాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 6ట్రాక్టర్‌లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో డంప్ చేశారు. అట్టి ఆరు ట్రిప్పుల ఇసుకను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 16న ఉదయం 10గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దారు గురువారం నోటీసు జారీ చేశారు. ఆసక్తి ఉన్న వారు వేలంపాటలో పాల్గొనాలన్నారు.

## 14న నోపా ఆధ్వర్యంలో పురస్కారాలు

నెల్లికుదురు,జూలై 11, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలో వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన నాయిబ్రాహ్మణుల కున్నాయి ప్రతిభ పురస్కారాలను అందచేయనున్నట్లు నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు మండల కేంద్రానికి చెందిన కుమ్మరికుంట్ల మౌనేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...జిల్లాలోని వివిధ మండలాల నుండి 2023..24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులతోపాటు వారి తల్లితండ్రులకు, మెడికల్ సీటు సాధించిన వారికి, ప్రభుత్వ రంగంలో ఉద్యోగం సాధించడంతోపాటు వివిధ ప్రవేట్ రంగాల్లో ఉద్యోగాలు సాధించిన వారితోపాటు వారి తల్లితండ్రులను సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి నాయిబ్రాహ్మణ జిల్లా, మండల, గ్రామాలకు చెందిన కార్యవర్గంతోపాటు నాయిబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తాం : ఎస్సై

నర్సింహులపేట, జూలై 11, ప్రభాతవార్త



అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ ఇసుక రవాణా దారులను హెచ్చరించారు. గురువారం మండలంలోని ఆకేరువాగు పరివాహక ప్రాంతాలైన కౌసల్యదేవిపల్లి, జయపురం గ్రామాల శివారున పరిశీలించి ఏలాంటి అక్రమ ఇసుక రవాణా జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. కాగా వాగునుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 15ట్రాక్టర్లను పట్టుకుని సీజ్‌చేసినట్లు తెలిపారు.

## స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

నర్సింహులపేట, జూలై 11, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ డెవిడ్ ప్రభుత్వ స్థలంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల నిర్మాణం కోసం స్థలం పరిశీలన చేస్తున్నామని, పూర్తి నివేదికను ప్రభుత్వంనకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ భవనంపై నుండి పడి బాలికకు గాయాలు

*కేసముద్రం, జూలై 11, ప్రభాతవార్త*



హాస్టల్ భవనంపై నుండి పడి ఓ బాలిక తీవ్రంగా గాయపడిన సంఘటన కేసముద్రం మండల కేంద్రంలో జరిగింది. కేసముద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కురవి మండలం సూదనపల్లికి చెందిన పవిత్ర అనే విద్యార్థిని బుధవారం రాత్రి ప్రమాద వశాత్తు భవనంపై నుండి పడి గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన ప్రిన్సిపాల్ బాలికను తొలుత మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ఆ తర్వాత మెరుగైన వైద్యం కొరకు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జరిగిన సంఘటనపై తొలుత భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాగా విషయం పోలీసుల దాకా వెళ్లింది. బాలిక భవనంపై నుండి పడిన సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ వంశీధర్ తెలిపారు.

## గుడుంబాపై పోలీసుల గుస్సా

*గూడూరు, జూలై 11, ప్రభాతవార్త*



మానుకోట జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా మార్చాలని జిల్లా ఎస్పీ తీసుకుంటున్న చర్యలలో భాగంగా గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు ముమ్మరం చేసారు. గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నట్లు సమాచారమున్న తండాలు, గ్రామాలలో పోలీసులు ఆకస్మిక దాడులకు దిగుతున్నారు. ఇందులో భాగంగా గూడూరు పోలీసుకు గురువారం మండలంలోని గోవిందాపురం గ్రామంలో గుడుంబా దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన మూడు చందు, మూడు సూక్య, దారావత్ స్వరూప, దారావత్ నర్సింహల ఇళ్లల్లో సోదాలు జరిపారు. ఈ సందర్భంగా 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి వారి నుండి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఈ నలుగురిపై కేసు కూడా నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిఐ బాబురావు, ఎస్ఐ నగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## జంగాలపల్లిలో గుడుంబా దాడులు

*గంగారం, జూలై 11, ప్రభాతవార్త*

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో గురువారం గంగారం పోలీసులు



గుడుంబా దాడులు నిర్వహించారు. గ్రామ శివారులోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు గుడుంబా కాచేందుకు సిద్ధం చేసి ఉంచిన చెక్కర పానకాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా 40 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసి మరో 20 లీటర్ల పానకాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. దీనికి భాధ్యులైన ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారి, అమ్మకాల గురించి సమాచారమివ్వాలని గ్రామస్తులను కోరారు.

## ప్రజాదర్బారుకు తరలివెళ్లాలి

*గంగారం, జూలై 11, ప్రభాతవార్త*

రాష్ట్ర పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఈనెల 12న కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బారుకు గంగారం మండలం నుండి కూడా ప్రజలు తరలివెళ్లి తమ సమస్యలు విన్నవించుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారితో పాటు వివిధ శాఖల అధికారులు ఈ ప్రజాదర్బారుకు హాజరవుతారని తెలిపారు. మండలానికి చెందిన ప్రజలు తమ సమస్యల గురించి వినతిపత్రాలు అందజేసి పరిష్కారం పొందాలని ఆయన కోరారు.

## ఉచిత ఒల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

*గణపురం, జూలై 11, ప్రభాతవార్త*

ఉచిత ఒల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శిక్షణకు వచ్చేవారు పదవ తరగతి పాస్, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి మూడేళ్ల అనుభంధం ఉన్న పరిసర ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువకులు ఉచిత ఒల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణకు 18 నుండగి 35 ఏళ్ల వయసు మధ్య ఉన్నవారు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపులో ప్రభుత్వం నిబంధనలు వర్తిస్తాయని అన్నారు. ఆసక్తికరమైన అభ్యర్థులు ఈనెల 10వ తేది లోపు భూపాలపల్లి ఏరియా ఎంవిటిసి కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని, నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ ఈ నెల 15వ తేది నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.

## అయిత ప్రకాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

*గణపురం, జూలై 11, ప్రభాతవార్త*

నూతనంగా ట్రెండు ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా అయిత ప్రకాష్ రెడ్డి నాయామకమైన సందర్భంగా వారిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు బోనాల రాజమౌళి,కట్కూరి శ్రీనివాస్, వేణుగోపాలరావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలకు కేరాఫ్ మాజీ ఎమ్మెల్యే పెద్ది

*చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త*

నర్సంపేట నియోజకవర్గంలో శవరాజకీయాలకు కేరాఫ్‌గా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మారుతున్నాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామంలో జరిగిన ఘటన పట్ల తాము విచారణ వ్యక్తం చేస్తున్నామన్నారు. దీనిపై ఎమ్మెల్యే రాజకీయ కోణంతో చూడటం సరికాదన్నారు. యువతి ప్రేమ వివాహ ఘటనను ప్రభుత్వంపై నెట్టడం ఆయన యొక్క విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. వాస్తవ విషయాలు తెలుసుకోక అమాయక గిరిజనులను మోసం చేసేందుకు యత్నిస్తున్నాడన్నారు. ఇప్పటికే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హత్య ఘటనపై వెంటనే స్పందించి పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ఉన్మాధిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. పలు సెక్షన్‌ల క్రింద కేసులు నమోదు అయ్యాయన్నారు. ఎంతటి వారినైనా పోలీసులు ఉపేక్షించదన్నారు. చట్టం తన పని తాను చేసుకొని పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత గిరిజన కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు.

## గుడాంబా స్థావరంపై పోలీసుల దాఢి ఇద్దరిపై కేసు నమోదు

*గార్ల, జులై11 ప్రభాతవార్త:*

ప్రభుత్వ నిషేదిత గుడుంబా తయారు చేస్తున్న స్థావరంపై పోలీసులు దాఢిచేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధి చిన్నకిష్టాపురం గ్రామపంచాయితీ దేశ్యతండా గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్నట్లు అందించి సమాచారం ప్రకారం పోలీస్‌సిబ్బంది దాఢి చేసి 15లీటర్ల గుడుంబా, 20కేజీల బెల్లం, 2కేజీల పటిక స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. 500లీటర్ల బెల్లంపానకంను ద్వంసం చేసి సంబందిత ఇద్దరు వ్యక్తులు భూక్య గోవర్థన్, గుగులోత్ వీరన్న,లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించి గుడుంబా సేవించడం వలన కలుగు నష్టాలు, ఆరోగ్యం క్షిణించడం వంటి పలు నష్టాలను వివరిస్తు అవగాహన కల్పించారు. మండలంలో ఎక్కడైనా నాటుసారా తయారు చేసినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసఅధికారి శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ బాకృష్ణ, సిబ్బంది శ్రీనివాస్, కిషన్, శ్రీను, రాము, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## దహన సంస్కారాల విషయమై ఘర్షణ

### - పోలీస్‌స్టేషన్ ముందు మృతురాలు కుటుంబ సభ్యుల ధర్నా

*చిల్పూర్, జూలై 11 ప్రభాతవార్త :*

దహన సంస్కారాలు విషయమై తలెత్తిన ఘర్షణ తీరా కుమార్తెను తండ్రే హత్య చేశాడనే ఆరోపిస్తూ అమ్మమ్మ తరుపు బంధువులు ఘర్షణకు దిగి పోలీస్‌స్టేషన్ ముందు మృతురాలు కుటుంబ సభ్యులు ధర్నా చేసేంత వరకు దారితీసిన సంఘటన గురువారం జరిగింది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపిన వివరాల మేరకు చిల్పూరు మండలం మల్కాపెల్లి గూడెంకు సంబంధించిన శివకుమార్ భార్య కొద్దిరోజుల క్రితం మృతిచెందగా శివకుమార్ కుమార్తె శైలజ జఫర్‌గడ్ మండలంలోని కస్తూర్బా పాఠశాలలో చదువుకుంటుంది. కాగా, శైలజ నాన్న శివకుమార్ హైదరాబాద్‌లో జీవనం కొనసాగిస్తుండగా అతడి వద్దకు రెండురోజుల క్రితం శైలజ వెళ్లింది. ఈ క్రమంలోనే గురువారం ఉదయం ఉరివేసుకుని శైలజ మృతిచెందింది. దీంతో శైలజ అమ్మ బంధువులు శైలజ దహన సంస్కారాలను వాళ్ల అమ్మను చేసిన చోట చేస్తామని తెలుపగా అందుకు శివకుమార్ విబేధించడంతో శివకుమార్ కు శైలజ అమ్మ కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ పెరిగింది. ఈఘర్షణలో శైలజను శివకుమార్ హత్యచేశాడని వారు ఆరోపించడంతో శివకుమార్ చిల్పూర్ మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడన్నారు. దీంతో శైలజ మృతదేహంతో శైలజ అమ్మ బంధువులు పోలీస్‌స్టేషన్‌ముందు మృతదేహాన్ని ఉంచి ధర్నాకు దిగారు. శివకుమార్‌ను తమకు అప్పగించాలని ఆందోళనకు దిగారు.

## వరంగల్‌లో జరిగే రాధక్క సంస్మరణ సభను జయప్రదం చేయండి

### -సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్

*నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త*



గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరి రాధక్క(86) అనారోగ్యంతో హైదరాబాద్‌లో మరణించారు. సుమారు 60 సంవత్సరాలుగా విప్లవ ఉద్యమాలలో ఎన్నో కీలకమైన బాధ్యతలను ఆమె నిర్వహించారు. గోదావరి ప్రతిఘటన పోరాట ప్రాంతంలో ప్రజలతో ఉద్యమాలు నిర్వహించారు. స్థానిక నర్సంపేటలోని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో రాధక్క వాల్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. అదేవిధంగా ఈ నెల 14న వరంగల్‌లో రోటరీ కమ్యూనిటీ హాల్లో రాధక్క సంతాప సభను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ఎన్‌డి డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ రాధక్క జీవితాంతం ప్రజల పక్షాన ముఖ్యంగ దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని భారత దేశంలో మితవాద రివిజనిస్ట్ విధానాలతో ప్రజలను మోసం చేస్తూ పాలకవర్గం పార్టీలకు తోకలుగా మారిన రివిజనిష్ట పార్టీల బండారాన్ని బట్టబయలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎం డివిజన్ నాయకులు మల్లన్న, పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, భిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*దుగ్గొండి, జులై 11, ప్రభాతవార్త*

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అమ్మకోసం వైద్యం కార్యక్రమం చేపట్టారు. ముందుగా బాలింతలకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచివడపోసిన నీటిని వాడాలన్నారు. బాలింతలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వెంకటాపురం గ్రామంలో సబ్‌సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్‌ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, ఫార్మసిస్టు రమణ, యూడిసి రవీందర్, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎం రజిత, ఆశాలు, శ్రీమాత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి..**
**-పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పాఠశాల ఆవరణలో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంచేయాలి....**
**-డిజిటల్ బోధన తరగతులు నిర్వహించాలి...**
**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఆయన ఆకస్మిక తనఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలు అందించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ వంటి మొక్కలు నాటించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థి యూనిఫామ్ ధరించకపోవడంతో యూనిఫామ్ ఎందుకు వేసుకోలేదని కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు తన పుట్టినరోజని శివాజీ అనే





విద్యార్థి తెలుపగా విద్యార్థికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టివి ద్వారా విద్యార్థులు పాఠాలు వినేందుకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 10 పాఠశాలలో హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిదులతో 10 టివిలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా విద్యాబోధన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో మరమ్మతు పనులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభించి మూడు నెలలైన ఎందుకు పూర్తి చేయలేకపోయారని, తక్షణమే పూర్తి చేయలేక పోయారని, తక్షణమే పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరశీలించి భోజనం చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, ఈ వారంలో మూడు రోజులు కోడిగుడ్లు అందించాలని ఆయన సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ఆవరణంలో వ్యర్థాలను, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాలను పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,జూలై11,ప్రభాతవార్త*

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను వందశాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను ప్రణాళిక ప్రకారం మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలని, నాటిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అమ్మఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగితిన పూర్తిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్య సేవలు అందించాలన్నారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాటర్‌ట్యాంక్‌లు శుభ్రం చేయాలని, డ్రైనేజి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యశాఖలో అందరు సమన్వయంతో కలసి పనిచేయాలని విదుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. మండలాల ప్రత్యేక



అధికారులు అనునిత్యం తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలోని వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్ టోప్పో, అడిషనల్ డిఆర్‌డివో శాంతకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి కళావతిబాయి, జెడ్పిసీఈవో నర్మద, డిపిఓ హరి ప్రసాద్, విద్యాశాఖ అధికారి రామారావు, బిసి,ఎస్సి,ఎస్టి వెల్ఫేర్ ఆఫిసర్‌లు నర్సింహస్వామి, బాలరాజు, ఎర్రయ్య, ఎంపిడివోలు, వైద్యాధికారులు, ఎంపివోలు పాల్గొన్నారు.

# మీడియా, పోలీస్‌శాఖ సమన్వయంతో పనిచేయాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,జూలై11,ప్రభాతవార్త*



మీడియా, పోలీస్‌శాఖ సమన్వయంతో పనిచేయాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జర్న లిస్టులకు పూర్తి సహాయ సహ కారాలు అందిస్తామని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుట్కా, గుడుంబా, బెల్లం లాంటి అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు, మైనర్స్ రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడ పడం, గంజాయి మత్తులో యువత, భూదందాలు, ఆందోళనకు గురిచేసి రౌడీషీటర్లపై చర్చించినట్లు ఎస్పి తెలిపారు. ఎస్పి మాట్లాడుతూ మీడియా సహాయ సహకారాలతో ప్రజల్లో అవగాహన కల్గించి మార్పు తీసుకరావొచ్చన్నారు. ప్రజలకు, పోలీసులకు మద్య వారధిగా మీడియా పని చేయాలన్నారు. త్వరలోనే మీడియా, పోలీస్ మద్య ఫ్రెడ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వ హించాలని ఎస్పి పెర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ దేవెందర్, జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భూమిని కోల్పయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎన్‌హెచ్-163 గ్రీన్ కారీడార్ రహదారి నిర్మాణం కోసం గుర్తించిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, రైతులకు అందవలసిన పరిహారాన్ని వెంటనే అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురు వారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్‌హెచ్-163 గ్రీన్ కారిడార్ కోసం గుర్తించిన భూసేకరపై రెవెన్యూ, సర్వే, ఇతర శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్ నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. పరకాల పరిధిలోని ఆయా గ్రామాల్లో మార్కెట్ వాల్యూ ఎంత ఉందనే వివరాలను ఆర్డీవో తహసీల్దార్‌లకు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రీన్ కారిడార్ సంబంధిత రైతులతో స్థానిక తహసీల్దార్లు, ఆర్డీవో చర్చించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, తహసీల్దార్లు భాస్కర్, జగన్ మోహన్, రెడ్డి, జ్యోతి, వరలక్ష్మి, దేవి, సుహాసిని, ఎన్‌హెచ్ అధికారులు, సర్వే, రెవెన్యూ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

























## శ్రీపూరిజగన్నాథ స్వామి రథయాత్రలో అందరు భాగస్వాములు కావాలి

గార్ల, జులై11 ప్రభాతవార్త:



శ్రీపూరి జగన్నాథస్వామి రథయాత్రను పురస్కరించుకొని ఈనెల13న శనివారం శ్రీరామదండు 108కమిటి, గణేష్‌యువజన కమిటి, వర్తకసంఘం కమిటి ఆద్వర్యంలో గార్లఇస్కాన్ కమిటి మహబూబాబాద్ జిల్లాలోనే మొట్టమొదటి సారిగా గార్లలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్న శ్రీపూరి జగన్నాథ స్వామి యాత్రలో హిందువులందరు విధిగా భాగాస్వాములు కావాలని ఇస్కాన్, రామదండు108, గణేష్‌యువజన, వర్ధకసంఘం కమిటీలు కోరారు. రథయాత్రను విజయవంతం చేయాలని కోరుతు కమిటీల సభ్యుల ఆద్వర్యంలో గురువారం స్థానిక వర్ధక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమస్త ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సంమృద్ధిగా పండి సుఖసంతోషాలతో ఉండాలని గార్లలో శ్రీపూరి జగన్నాథ స్వామి రథయాత్ర నిర్వహించనున్నట్లు, ఈయాత్ర మద్యాహ్నాం గం2.11ని.లకు స్థానిక పుట్టకోట రామాలయం నుండి ప్రారంభమగునని తెలిపారు. జిల్లాలోనే మొట్టమొదటి సారిగా గార్లలో నిర్వహించడం మనందరి అదృష్టభాగ్యమని, శ్రీకృష్ణ భగవానుడి అవతారంలో పూరిజగన్నాథ స్వామి రథయాత్ర ద్వారా దర్శనభాగ్యం కలుగుతుందని, యాత్రలో పాల్గొనడం వలన పదియాగాలు చేసిన పుణ్యఫలితం లభించి స్వామివారి కృపకు ప్రాప్తులవుతారన్నారు. వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించే పూరి జగన్నాథ రథయాత్రలో సమస్తకోటి భక్తులు ప్రత్యేక వస్త్రధారణ ధరించి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పుట్టకోట రామాలయం కమిటి సభ్యులు తాళ్లూరి లక్ష్మీనర్సు, వర్తకసంఘం పెద్దలు పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం వేణుగోపాల్, వేమిశెట్టి శ్రీనివాస్, ఇస్కాన్‌కమిటి సభ్యులు లక్ష్మిశెట్టి శ్రీనివాస్, గణేష్‌యువజన కమిటి సభ్యులు తాళ్ళపల్లి రోహిత్‌గౌడ్, శ్రీరామదండు 108కమిటి సభ్యులు కమల్‌కుమార్ అగ్రవాల్, బేతిసత్యం, మండా రాజేందర్, కూసుకుంట్ల ఐలయ్య, కొదుమూరి రాకేష్, కట్టారమేష్, తదితరులున్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

జనగామ కలెక్టరేట్, జూలై 11 ప్రభాతవార్త :



పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌జీఆర్ఇఎ జనగామ జిల్లా బాధ్యులు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను కలిసి వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లాలని తెలిపారు. ఈసందర్భంగా టీఎస్‌జీఆర్ఇఎ రాష్ట్ర బాధ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా బాధ్యులు మహేందర్‌రెడ్డి, హరిబాబు వినతిపత్రంలోని తమ డిమాండ్ల గురించి వివరించారు. పెన్షనర్లకు అన్ని ఆస్పత్రులలో నగదు రహిత సేవలను అందించాలని, అవసరమైతే అందుకుగాను ఒకశాతం కాంట్రిబ్యూట్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏ/డీఆర్ ప్రకటించాలని, పదిహేను సంవత్సరాల వరకు పెన్షన్ నుంచి తగ్గిస్తున్న కమ్యుటేషన్ వాల్యూ 12సంవత్సరాల వరకు తగ్గించాలని, అలాగే ఐఎఫ్ఎంఐఎస్ రద్దు చేయాలని, ఇతర సమస్యలకు ప్రభుత్వ కమిటీ ద్వారా సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర బాధ్యులు యాదవరెడ్డి, భిక్షపతి, బాలయ్య, మండల బాధ్యులు కె.జగదీశ్వరచారి, విజయకుమార్, బి.శంకరయ్య, కార్యవర్గ సభ్యులు జబ్బార్, ఉమాదేవి, స్నేహలత, సీతారాములు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

గార్ల, జులై11 ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌ను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరంకనకయ్య, గార్ల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు అందించి ఈసందర్బంగా గార్ల బయ్యారం మండలాలకు చెందిన పలు సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజిచైర్మన్ భూక్య నాగేశ్వరావు, వారివెంట ఉన్నారు.

## మరణించిన ఎస్సై శ్రీను భార్యకు గ్రూప్ I స్థాయి ఉద్యోగం ఇవ్వాలి

### -బెస్ట్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యుల డిమాండ్

నర్సంపేట, జులై 11, ప్రభాతవార్త



ఇటీవల పై అధికారుల ఒత్తిడి కారణంగా మరణించిన నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో పుట్టి,ఉద్యోగ రీత్యా అశ్వారావుపేటలో ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీరాముల శ్రీను భార్యకు గ్రూప్ స్థాయి ఉద్యోగం ఇవ్వాలని గురువారం నర్సంపేటలోని నిర్వహించిన సమావేశంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ మరియు మారం స్వరూపలతో పాటు మిత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడం సహజమే అయిన గౌరవ ప్రదమైన గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇచ్చి,అణగారిన వర్గాల వారికి న్యాయం చేయాలని శ్రీను బ్రతికి ఉంటే ఇంకా ఉన్నత పదవులు పొందే వాడని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త శరత్ షమర్, సింగర్ యోచన, పంతంగి భాష్కర్, మారం స్వరూపలతో పాటు మిత్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌చే కాలేజ్ అడ్మిషన్ అలాట్మెంట్ ఆర్డర్ అందుకున్న బాలికలు

జనగామ కలెక్టరేట్, జూలై 11 ప్రభాతవార్త :



పాలిటెక్నిక్ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకొరకు జనగామజిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులకు సీటు లభించినట్లు జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి తెలిపారు. ఈసందర్భంగా జయంతి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ గవర్నమెంట్ ఉమెన్స్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లో మూడుసంవత్సరా పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2024-25 విద్యాసంవత్సరానికి గాను జనగామ జిల్లా నుంచి మహిళ పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా అనాథ బాలికలు అడ్మిషన్‌కోసం దరఖాస్తుచేసినట్లు తెలిపారు. అందులో మొదటి కౌన్సిలింగ్‌లోనే ముగ్గురు బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు జనగామ జిల్లానుంచి ఎంపికయ్యారన్నారు. కాగా, గురువారం జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా చేతుల మీదుగా కాలేజీ అడ్మిషన్ అలాట్మెంట్ ఆర్డర్‌ను బాలికలకు అందచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇది ఒక మంచి అవకాశం అని దీనిని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని, చదువుతోపాటు కమ్యుకేషన్స్, లాంగ్వేజ్ డెవలప్‌మెంట్ వాటిపైన కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని భవిష్యత్‌లో అనుకున్న లక్ష్యాలు అన్ని కూడా చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జీసీడీవో గౌసియాభేగం, డీసీపీవో రవికాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి

చెన్నారావుపేట, జులై 11, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలోని పదహారుచింతలతండా ఎల్లయ్యగూడెం గ్రామానికి చెందిన బానోతు సుగుణ శ్రీనులను హత్య చేసిన గూడూరు మండలం గుండెంగా గ్రామానికి చెందిన మేకల బన్నీ అనే హంతకుడిని కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైట్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు ప్రభుత్వాన్ని సంబంధిత పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. పాలకవర్గాలు పరోక్షంగా ప్రోత్సహిసునతన్న ప్రేమ, అరాచక అశ్లీల సంస్కృతిల వలననే యువత పక్కదారి పట్టి, మాదక ద్రవ్యాలకు బానిసలై ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మాదక ద్రవ్యాలను, అశ్లీల, చిత్రాలను వెంటనే అరికట్టాలని కోరారు.

## పోస్టల్ శాఖ ద్వారా ఆర్థిక భరోసా పొందండి

### -సీతారాంపురం గ్రామంలో పోస్టల్ శాఖ గ్రామసభ

### -పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



జాతీయ తపాలా శాఖ ద్వారా ఖాతాదారులు ఆర్థిక భరోసా పొందడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఏఎస్పీ ఐ.అశోక్‌కుమార్ తెలిపారు. దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో భద్రాచలం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. సీతారాంపురం బ్రాంచ్ పోస్టుమాస్టర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఏఎస్పీ ఐ.అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. ముఖ్యంగా గ్యాస్ పాలసీ, ఇన్సూరెన్స్ పాలసీ, పొదుపు భీమా సేవలు తదితర పథకాల ద్వారా ఆర్థిక భరోసాను పోస్టల్ శాఖ అందిస్తోందని ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖలో ఖాతా కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐపీటీబీ మేనేజర్ జగదీష్, మెయిన్ వర్సెస్ దుర్గాప్రసాద్, గోపాల్, పోస్టల్ సిబ్బంది సాగర్, మైత్రి, నవ్య, కిరణ్, పవన్, ప్రజలు పాల్గొన్నారు.

## దత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారికి సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. నూతన పట్టువస్త్రాలతో బాబా వారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో బాబా వారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీ.టీ.వీ.రమణారావు, కెల్లా శేఖర్, కెల్లా ప్రకాష్, బైరెడ్డి జయవెంకటరమణ, శ్రీరాములు, వేణు, పలువురు గ్రామపెద్దలు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న కలెక్టరేట్ ముందు జరిగే నిరసనను జయప్రదం చేయండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర పెన్షనర్‌ల జేఏసీ ఆద్వర్యంలో ప్రభుత్వ పెన్షనర్‌ల అపరిశృకృత సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 15వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపి జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్‌పెన్షనర్ల్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు గురువారం ఒక పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. కలెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరి హైద్రాబాద్‌కు మెమోరాండంను అందజేసి సమస్యలను విన్నవించి, పరిష్కార దిశగా కృషి చేయడానికి కోరనున్నట్లు తెలియజేశారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్ళు పక్కా జిల్లాలకు మళ్ళించడం సరికాదు

చర్ల, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర మొదలైన సీతారామ ప్రాజెక్టు నీళ్ల మన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏ ఒక్క మండలానికి ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడం సరికాదని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం మండలాల సబ్ డివిజన్ నాయకురాలు బొర్ర సమ్మక్క, ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క పిలుపునిచ్చారు. గురువారం చర్ల మండలం కడివేరు గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్డాఉతూ .. సీతారామ ప్రాజెక్టు నీళ్ళు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రజల హక్కు అని, సామాజిక సూత్రాలను కూడా మరిచిపోయి చట్టబద్ధత హక్కులను కూడా మరిచిపోయి ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు నీళ్ళను పక్క జిల్లాలకు తరలించి ఇక్కడ ఏజెన్సీ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. తక్షణమే గోదావరి నీళ్ళను భద్రాద్రికొత్తగూడెం జిల్లాతో పాటు ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలని, ఏజెన్సీలో ఉన్న భూములను సస్యశ్యామలం చేయాలని ఇక్కడున్నటువంటి ప్రజలను రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.